తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
30 ఏళ్ళ ప్రస్థానం వార్త 30 వార్షికోత్సవం 1996 - 2026

## అల్లూరిసీతారామరాజుకు పుష్పాంజలి

తిరుపతి,మే 7ప్రభాతవార్త:



స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతా రామరాజు వర్ధంతి సందర్భంగా తిరుపతి పోలీస్ కార్యాలయంలో అధికారులు పుష్పాంజలి ఘటించారు. గురువారంఉదయం జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బ రాయుడు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యా ్యలయంలో అదనపు ఎస్పీలు వెంకటరావు,రవి మనోహరచారి , ఎస్‌బి డీఎస్పీ గీతా కుమారి,సిబ్బంది పాల్గొన్నారు.

## సాయుధ తిరుగుబాటు చేసిన విప్లవ వీరుడు అల్లూరి

### - జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్

చిత్తూరుహెల్త్, మే 7 ప్రభాతవార్త:



దేశంలో బ్రిటీష పాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేసిన భారతీయ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని శ్రీవివేకానంద భవన్ ఆవరణలో గురువారం జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి డిఆర్ఓ మోహన్‌కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా బిజెపి నాయకుడు అట్లూరి శ్రీనివాసులు, టూరిజం అధికారులు, నరేంద్రకుమార్, గౌరిలు, సిపిఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎఓ వాసుదేవన్‌లు పాల్గొన్నారు.

# సుపరిపాలనే మీ పనితీరుకు కొలమానం

### -మీ మధ్య అభివృద్ధిలో పోటీనెలకొనాలి
### -జిల్లా కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు



అమరావతిలో రాష్ట్ర స్థాయి జిల్లా కలెక్టర్ల సమావేశంలో తిరుపతి,చిత్తూరు జిల్లాల కలెక్టర్లు డా.వెంకటేశ్వర్, సుమిత్ కుమార్

తిరుపతి/ చిత్తూరు, మే 7 ప్రభాతవార్త బృందం: ప్రభుత్వపాలనలో ప్రజల సంతృప్తి స్థాయిని పెంచాలని జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశం చేశారు. 2027 మార్చి నాటికి రెవెన్యూ రికార్డులు పూర్తిగా ప్రక్షాళన కావాలని, భూముల విషయంలో "జీరో ఎర్రర్" ఉండాలని స్పష్టం చేశారు. ఆర్థికేతర ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని, ప్రజాసంబంధాలతోబాటు పబ్లిక్ డెలివరీ కూడా ముఖ్యమని సూచించారు. జిల్లా స్థాయిలో అధికారులంతా క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని, కార్యదర్శులు మూడురోజులు, కలెక్టర్లు వారం రోజులు ఫీల్డ్ వర్క్ చేయాలని ఆదేశించారు. గురువారం అమరావతిలో జరిగిన 7వ రాష్ట్రస్థాయి జిల్లాకలెక్టర్ల సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వందకు పైగా పథకాలు, విజయాలు సాధించామని సిఎం చంద్రబాబు ఈ సందర్భంగా కలెక్టర్లకు వివరించారు. అన్నదాత సుఖీభవ: 46 లక్షల మంది రైతులకు 8,985 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. తల్లికి వందనం క్రింద 67.27 లక్షల మంది విద్యార్థులకు 10,090 కోట్ల సాయం అందించామన్నారు. ఉచిత గ్యాస్: దీపం2 కింద 4 కోట్ల సిలిండర్ల పంపిణీ జరిగిందన్నారు.

మౌలిక సదుపాయాలలో 861 కోట్లతో గుంతలు లేని రోడ్లు, అమరావతికి కేంద్ర గెజిట్, విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు. రాష్ట్ర పనితీరు దేశానికే బెంచ్ మార్క్ కావాలని, కలెక్టర్ల మధ్య అభివృద్ధిలో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షి ంచారు. "డబ్బులు లేవనడం కాదు.. సంపద సృష్టిద్దాం" అంటూ కలెక్టర్లలో ఉత్సాహం నింపారు. కలెక్టర్ల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలనేది సిఎం నిర్దేశం చేయడం ప్రత్యేకత. తిరుపతి ,చిత్తూరుజిల్లాల్లో పిఎం సూర్యఘర్ పథకం అమలుతీరుపై కలెక్టర్లను అభినందించారు.

## బండోళ్ళమే గంగమ్మ...చల్లంగా దీవెనలివ్వమ్మా!

### -బండవేషంలో గంగమ్మ అభయం



తిరుపతి,మే 7ప్రభాతవార్త: తిరుపతి గ్రామదేవతగా పూజలందుకుంటున్న తాతయ్యగుంట గంగమ్మ జాతర వేడుకల్లో గురువారం ఉదయం బండవేషంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయం పరిసరాల్లో పటిష్ట ఏర్పాట్లుతో జాతరవేడుకలు సాగుతున్నాయి. గురువారం ఉదయం అమ్మవారిని చిన్నారులు, పెద్దలు మొక్కుబడుల్లో శరీరమంతా ఎర్రటి కుంకుమ పొడి రాసుకుని బొగ్గుపొడి తెల్లని చుక్కలు ,కుంకుమ బొట్టులు పెట్టుకుని చేతిలో వేపాకుమండలు ధరించి గంగమ్మను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ నైనార్ మహేశ్‌యాదవ్, ఆలయ ఈఓ ఎ.జయకుమార్, బోర్డు సభ్యులు ఆలయ సిబ్బంది భక్తులకు ప్రశాంత దర్శనం చేయిస్తున్నారు. అలాగే మరోగ్రామదేవత వేశాలమ్మ ఆలయంలోనూ భక్తులు బండవేషంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ జగదీశ్‌రెడ్డి, ఆలయ సిబ్బంది భక్తులకు దర్శనాలు చేయించారు.

## వేగవంతంగా గుంజన ఏరు రక్షణ గోడ పనులు

### తీరనున్న కోడూరు ప్రజల చిరకాల వాంఛ



రైల్వేకోడూరు రూరల్, మే 7 ప్రభాతవార్త

రైల్వే కోడూరు మండలంలో గత 45 సంవత్సరాలుగా కోడూరు ప్రజలు ఏటి పరివాహక ప్రాంతం నందు ఉన్న కుటీరాలు వరదలలో ఎన్నో కొట్టుకొని పోయిన సందర్భాలు ఉన్న అప్పటినుండి గత 2019 వరకు ఈ రక్షణ గోడ కోసం ఎంతోమంది నిరసనలు, ధర్నాలు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఉన్న నరసరాపురం ప్రాంతం నందు వరదలు వస్తే ఏ క్షణాన ఏమి జరుగుతుందో అర్థం కాని స్థితిలో ఆ ప్రాంతపు ప్రజలు అవస్థలు పడుతున్న సందర్భంలో ఎట్టికేళ్లకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు చొరవతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో శ్రీ శ్రీనివాస కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో ప్రముఖ క్లాస్ వన్ కాంట్రాక్టర్ పాటూరు శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేకంగా దాదాపు 32 కోట్ల రూపాయలతో ఈ పనులను రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి ప్రారంభించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ప్రారంభించిన మరుసటి వారమే భారీ వర్షం రావడంతో ఒక్కసారిగా దాదాపు రెండు నెలల పాటు నీరు ఉండడంతో పనులకు ఆటంకం కలిగిన సందర్భంలో కాంట్రాక్టర్ శ్రీనివాసుల రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి 1300 మీటర్లు రక్షణ గోడకు వేగవంతంగా పనులను చేపట్టడంతో రైల్వేకోడూరు ప్రాంత ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో వరదల సందర్భంగా అప్పటి ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, ఈ ప్రాంతం వద్దే ఉండి నిరంతరం శ్రమించి ప్రజలను అప్రమత్తం చేసి ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలను దగ్గర్లో ఉన్న పాఠశాల వద్ద ఉంచిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఈ ప్రభుత్వానికి ప్రజల సమస్యలను స్థానిక ముఖ్యమంత్రి దృష్టికి ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి వెళ్లడంతో కాంట్రాక్టర్ శ్రీనివాసులు రెడ్డి చొరవ చూపి వేగవంతంగా పనులను సెప్టెంబర్ నెలలో పూర్తి చేయాలనే కంకణంతో ఈ పనులను అత్యంత చాకచక్యంగా మరియు ఎటువంటి రాజీలేని పనులను శ్రీనివాస కన్స్ట్రక్షన్స్ చేపట్టినట్లు ప్రజలు చెప్పుకుంటున్నారు.

# తాగునీటి సమస్యపై ఆందోళన

### నీటి ట్యాంకుల తొలగింపుతో జాతీయ రహదారిపై ధర్నా



పోలీసులు, అధికారులతో మాట్లాడుతున్న పరమేశ్వరమంగళం గ్రామస్తులు, జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న గ్రామస్తులు, నిలిచిన వాహనాలు

పుత్తూరు రూరల్, మే 7 ప్రభాతవార్త: పుత్తూరు మండల పరిధిలోని పరమేశ్వర మంగళంలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చడంతో గ్రామస్తులు గురువారం జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. మా నీరు పథకానికి సంబంధించిన తాగునీటి ట్యాంకులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా తొలగించడంతో గ్రామంలో నీటి కొరత ఏర్పడిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో తాగునీరు అందక కుటుంబాలు ఇబ్బందులు పడుతన్నాయని మహిళలు, వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోరుతూ పెద్ద ఎత్తున గ్రామస్తులు తిరుపతి-నగరి జాతీయ రహదారి పై కూర్చొని నిరసన తెలిపారు. దీంతో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముందుగా ప్రత్యామ్నాయ నీటి సౌకర్యం కల్పించిన తరువాతే ట్యాంకులను తొలగించాల్సి ందంటూ స్థానికులు అధికారులపై మండి పడ్డారు. తాగునీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు, సంబంధిత శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

# టిడిపి తిరుపతి పగ్గాలు జెబికేనా!?

### -ఇన్‌ఛార్జి మంత్రి,టిడిపి ఎమ్మెల్యే సంఘీభావం!!

ప్రభాతవార్త-తిరుపతి: తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గం ఇన్‌చార్జిగా యువ నాయకుడు జె బి శ్రీనివాస్ నియామకం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఈయనకు ఇన్‌ఛార్జి మంత్రితోబాటు పక్కనే ఉన్న టిడిపి ఎమ్మెల్యే కూడా మద్దతు ప్రకటించి అధినేత ,సిఎం చంద్రబాబుకు, యువనేత,మంత్రి నారా లోకేశ్‌వద్ద బలంగా చెప్పారనేది టిడిపి వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం తాత్కాలిక ఇన్‌చార్జిగా ఉన్న సుగుణమ్మ స్థానంలో ఆయనను పార్టీ అధిస్థానం నియమిస్తుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. మాజీ ఎమ్మెల్యే అయిన సుగుణమ్మ 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడి పోయినప్పటి నుండి ఈ బాధ్యత నిర్వహిస్తున్నారు. ఏడాది క్రితం ఆమెను రాష్ట్ర పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ చైర్ పర్సన్‌గా నియమించారు. ఆమె పనితీరు ఇప్పటికీ ఆశించిన రీతిలో లేనందున ఆమె స్థానంలో మరొకరికి అవకాశం ఇవ్వాలని భావించినట్లు తెలుస్తోంది. ఇన్‌చార్జి పదవి కోసం జె బి శ్రీనివాస్ తో పాటు రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, విద్యా సంస్థల అధిపతి ప్రణీత్, రాయలసీమ మాజీ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ ప్రయత్నం చేస్తున్నారు. అయితే జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి నరసింహ యాదవ్, కార్యనిర్వహక కార్యదర్శి ఎ రవి నాయుడు, కార్యదర్శి అన్నా అనితా యాదవ్ జె బి శ్రీనివాస్ పేరు సిఫార్సు చేసినట్టు తెలిసింది. పైగా ఆయన గత కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికల సమయంలో గట్టిగా పనిచేశారు. ఇటీవల టిటిడి ఛైర్మన్ బి ఆర్ నాయుడు కు వ్యతిరేకంగా భూమన వర్గీయులు తాజ్ హోటల్ వద్ద ధర్నా చేసినప్పుడు ఎదుర్కొన్నాడు. బలిజ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు నగరంలోని యువతలో పట్టు ఉందని పార్టీ వర్గాల సమాచారం.

## సియస్‌ఆర్ నిధులతో ఆసుపత్రి అభివృద్ధి

### ఎంఎల్‌ఏ సమీక్ష



శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏర్పాటు అయిన భారీ పరిశ్రమల భాగస్వామ్యంతో ఏరియా ఆసుపత్రి అభివృద్ధి చేపట్టనున్నట్లు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తెలిపారు. గురువారం రాత్రి ఆయన ఆసుపత్రి అభివృద్ధి కమిటితో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలకు సంబందించి చర్చించారు. శ్రీకాళహస్తిలో 1999కి పూర్వం 30 పడకల ఆసుపత్రి ఉండేదని తన తండ్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి వంద పడకల ఆసుపత్రిగా తీర్చి దిద్దారన్నారు. ఇరుకు ఆసుపత్రి నుంచి 100 పడకల ఆసుపత్రిగా 11 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. నేడుతాను సిబ్బందితో కలసి పరిశీలించగా పలు కీలక వస్తువులు అవసరన్ని గుర్తించామన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన తరువాత ఆసుపత్రిలో నిరుపేదలకు సకాలంలో వైద్యసదుపాయాలు కల్పించుటకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వం పెద్ద కంపెనీలతో సిఎస్ఆర్ కింద లాంకో, పుష్పిత్ కంపెనీల సహకారంతో ఆసుపత్రిని అభివృద్ధి చేయుటకు రూ.75లక్షలతో ప్రతిపాదనలు అందజేసామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో చెట్టు నాటారు. ఈసమీక్షా సమావేశంలో ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ మురళీ కృష్ణ,మున్సి పల్ కమిషనర్ భవాని ప్రసాద్ ఆసుపత్రి సిబ్బంది డాక్టర్స్,లాంకో పుష్పిత్ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫోటో -ఎస్‌కెహెచ్‌టి 20

### కన్నుల పండువగా

# స్నపన తిరుమంజనం

### కల్యాణ వెంకన్న వసంతోత్సవాలు ప్రారంభం



చంద్రగిరి, మే 7 ప్రభాతవార్త:

శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజన సేవ కన్నుల పండువగా జరిపించారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో గురువారం నుండి వార్షిక వసంతోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామి వారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాల సేవ, సహస్రనామార్చన నిర్వహించారు. తదుపరి స్వామివారిని వసంత మంపడపానికి వేంచేపుచేసి ఆస్థానం నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, పసుపు, చందనం, తేనె, కొబ్బరినీళ్ళతో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ఆలయ ఆవరణలో స్వామివారు తనదేవేరులతో ఊంజల్‌పై సేదదీరారు. 6 గంటల నుండి 7 గంటల వరకు తిరుచ్చి వాహనంపై అధిష్టించి తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, సూపరింటెండెంట్ వల్లంశెట్టి రమేష్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ద్వారక మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు బాలాజీ రంగకుమార్, నారాయణాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదల స్టార్ హోటల్‌గా రాజగోపురం పచ్చిక

## పాలకుల చొరవకు అభినందనలు

శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలో నాడు పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు తన విజయానికి చిహ్నంగా రాజగోపురాన్ని నిర్మించారు.. అయితే ఆ రాజగోపురం కుప్పకూలింది. దాని స్థానంలో ప్రభుత్వం 'నవయుగ కన్స్ట్రక్షన్స్' వారు ముందుకు రాగా నిర్మించటానికి అవకాశం కల్పించారు. వారు సుమారు రూ.70కోట్ల వ్యయంతో పాత రాజగోపురంలాగే నిర్మించారు. 2017లో కుంబాభిషేకం జరిపించారు. అయితే ఈ రాజగోపురం చుట్టు చక్కటి పచ్చికను అలాగే ఆహ్లాదకర గాలినిచ్చే వృక్షాలలను కన్నుల విందు చేయు వృక్ష బొమ్మలను రూపకల్పన చేసారు.ఇక చుట్టూ కూటమి ప్రభుత్వంలో గెలిచిన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ముందు చూపుతో చుట్టూ సిమెంటు రోడ్లను శోభాయమానంగా నిర్మించుటకు నిర్ణయించారు. నిర్మించారు. దాంతో ఈ గోపురానికి సరికొత్త శోభ సంతరించుకుంది. గతంలో ఇక్కడ పని చేసిన ఇఓ ఆదేశాలో లేక ఎవరి వత్తిడో రాజగోపురం లోపల రాత్రి అనుమతించే వారు కాదు,చుట్టూ ఉన్న గేట్లను మూసివేసే వారు. అయితే ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్న ఇఓ బికె వెంకటేశులు ఆదేశాలతో వేసవి కాలం కావటంతో రాత్రి వేళల్లో భక్తులు నిద్రించటానికి అనుమతించారు. ఈ నిర్ణయం నిరుపేద భక్తులకు ఓ వరం అని చెప్పవచ్చు. రాత్రి వేళ వచ్చిన భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. అంతేకాక ఇక్కడ పెద్ద షెడ్డును ఏర్పాటు చేసారు. దాంతో నిరుపేద భక్తులు రాత్రి వేళల్లో ఇక్కడ నిద్రిస్తున్నారు. చల్లటి గాలి, పచ్చిక పరుపుగా ఉపయోగించుకుంటున్నారు. పక్కనే స్నానపు గదులు ఉండటంతో తెల్లారుతోనే స్నానమాచరించి స్వామి దర్శనానికి వెళుతున్నారు.

### పాములు సంచరిస్తున్నాయి?

భక్తుల సౌకర్యార్థం రాజగోపురం చుట్టూ కునుకు తీసేందుకు దేవస్థానం అధికారులు అవకాశం క ల్పించటం సామాన్యభక్తుల పట్ల గుర్తింపుకు నిదర్శనం.అయితే ఇక్కడ పాములు సంచరిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకు ఎవ్వరికి హానీ జరగలేదు. ఈ విషయాన్ని ఆలయాధికారులు గుర్తించాలి.

# సమర్ధవంతంగా జనగణన కార్యక్రమం

**– జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్**



**చిత్తూరు, మే 7 ప్రభాతవార్త:**
జిల్లాలో జరుగుతున్న జగగణన(సెన్సస్) కార్యక్రమంను అత్యంత ప్రాధాన్యతతో, సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ డిఆర్ఓ ఛాంబర్ నుండి గురువారం జనగణనపై జిల్లాలోని శాఖాధిపతులు, ఆర్డీఓలు, తహసిల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఇతర సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి జనగణన పురోగతిపై సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ మాట్లాడుతూ జనగణన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త బాధ్యతతో నిర్వహిస్తున్న ముఖ్య కార్యక్రమమని, రాష్ట్ర ప్రభుత్వం అంగీకారంతో మే నెలను జనగణన నిర్వహణకు ఎంపిక చేసుకోవడంతో ఈ నెలలో కేటాయించిన సిబ్బంది పూర్తి స్థాయిలో అదే పనిలో నిమగ్నం కావాలని స్పష్టం చేశారు. జనగణన విధులకు నియమించిన సిబ్బందిని సంబంధిత జనగణన అధికారుల అనుమతి లేకుండా ఇతర పనులకు మళ్ళించరాదని స్పష్టం హెచ్చరించారు. ఎవరికైనా ప్రత్యామ్నాయ బాధ్యతలు అప్పగించాల్సివస్తే జిల్లా స్థాయిలో చర్చించి తగిన అనుమతులు తీసుకుని ఆ తర్వాత మాత్రమే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 2,712 మంది హెచ్‌ఎల్‌ఎల్‌విలు(హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్ ఎన్యుమరేటర్స్) పని చేస్తున్నారని, వీరిలో ఎవరైనా విధులకు గైర్హాజరైతే తీవ్రంగా పరిగణిస్తామని డిఆర్ఓ హెచ్చరించారు. జనగణనలో సేకరించే సమాచారం భవిష్యత్తులో అన్ని శాఖలకు ప్రణాళికల రూపకల్పనలో కీలకమని, అందువల్ల ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కొన్ని మండలాల్లో పనులు ఆశించిన స్థాయిలో ప్రారంభం కాకపోవడంపై డిఆర్ఓ అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. శాంతిపురం మండలంలో ఎన్యుమరేటర్లు ఫీల్డ్‌కు వెళ్ళకపోవడంపై ప్రత్యేకంగా ఆరా తీసిన డిఆర్ఓ సత్వరం పనులు ప్రారంభిచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జనగణనను ప్రాధాన్యతగా తీసుకుని వచ్చే వారం రోజుల పాటు పూర్తి స్థాయిలో క్షేత్రస్థాయి విధులు నిర్వర్తించాలని, అన్ని శాఖలు సమన్వయంతో ముందుగు సాగాలని సూచించారు.

## జాయింట్ కలెక్టర్‌చే భూముల పరిశీలన

**బైరెడ్డిపల్లి, మే 7 ప్రభాతవార్త**



మండలంలోని దుంకరాళ్ల వద్ద భూములను జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ గురువారం పరిశీలించారు. రహదారి విస్తరణతో రైతుల రాకపోకలు సాగేందుకు అవకాశం లేకుండా పోయిందని రైతులు ధర్నా చేపట్టిన నేపథ్యంలో జెసి ఆ భూములు పరిశీలించారు. గతంలో పదిహేను అడుగుల దారి ఉండేదని ప్రస్తుతం ఏడు అడుగులు కూడా లేదని బాధితులు పేర్కొన్నారు. అనంతరం జెసి మాట్లాడుతూ సర్వే చేపట్టి రైతులకు దారి సౌకర్యం కలి ్పంచాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పొరంబోకు స్థలంలో దారి ఇవ్వడం కుదరదని అక్కడ ప్రభుత్వ స్థలం బోర్డు ఏర్పాటుకు జెసి ఆదేశించారు. అలాగే ఆ ప్రాంతంలో వంతెన ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

## పిల్లలకు ఉచిత శిక్షణ శిబిరం ఉపయుక్తకరం

**కుప్పం, మే 7 ప్రభాతవార్త**



స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరం పిల్లలకు ఎంతో ఉపయుక్తకరం అని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌విఆర్‌ఎస్‌ఎస్ శర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు రోజూ ఉచిత శిక్షణ శిబిరంకు హాజరై కొత్త విషయాలు తెలుసుకోవాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంకు వెళ్లి సెస్ బకాయిల గురించి మున్సిపల్ ఆర్వో, అకౌంటెంట్ అధికారితో మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి సత్యవాణి పాల్గొన్నారు.

## వేగంగా అభివృద్ధి పనులు

**– జడ్పీ సిఇఓ రవికుమార్‌నాయుడు**

**చిత్తూరు, మే 7 ప్రభాతవార్త:**
కుప్పం, పలమనేరు నియోజకవర్గాల పరిధిలో జడ్పీ సాధారణ నిధుల కింద మంజూరైన అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేయాలని జడ్పీ సిఇఓ రవికుమార్‌నాయుడు అధికారులను ఆదేశించారు. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల పరిధిలో మంజూరైన 15వ ఆర్థిక సంఘ నిధులు, జడ్పీ సాధారణ నిధులుకు సంబంధించిన పనులపై గురువారం జడ్పీ సిఇఓ రవికుమార్‌నాయుడు పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇలు, ఎఇలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో మంజూరైన పనుల ప్రస్తుత పరిస్థితిపై ఆయన అధికారులతో సమీక్షించారు. త్వరితంగా మంజూరైన పనులను పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేవిధంగా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## విద్యతోనే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు

**– జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు**

**పులిచెర్ల, మే 7, ప్రభాతవార్త**



జీవితంలో కన్న కలలు.. అనుకున్న లక్ష్యాలను విద్యతోనే సాధించవచ్చునని చిత్తూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు అన్నారు. పులిచెర్ల తాసిల్దార్ కార్యాలయంలో గురువారం సాఫ్ట్వేర్ ఇంజనీర్ దిలీప్ మండల స్థాయిలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి ప్రతిభ చూపిన విద్యార్థినిలు రోషిణి, జోష్మిత, గీత శ్రీలకు నగదు ప్రోత్సాహకాలు. ఇవ్వగా ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ జయసింహ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ పదో తరగతిలో మంచి మార్కులు సాధించడం ఎంతో సంతోషమని, మంచి మార్కులు తెచ్చుకున్న వారు అమ్మాయిలు కావడం. గర్వించదగ్గ విషయమని, మహిళలు విద్యావంతులైతే అటు కుటుంబం ఇటు సమాజం ఆర్థికంగా ముందుకు పోవడానికి అవకాశం ఉందని అన్నారు. విద్యాభివృద్ధికి సహకారం అందిస్తున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ దిలీప్‌ను ఆర్డీవో శ్రీనివాసులు అభినందించారు. అనంతరం సాఫ్ట్వేర్ ఇంజనీర్ దిలీప్ ఆర్డీవో శ్రీనివాసులును సన్మానించారు. పులిచెర్ల జడ్పీ హైస్కూల్ హెచ్ఎం లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెంకటాచలపతి మృతితో రైతు ఉద్యమానికి తీరనిలోటు

**చిత్తూరుహెల్త్, మే 7 ప్రభాతవార్త:**



రైతు శాంతియుత ఉద్యమ నేత వెంకటాచలపతినాయుడు మృతితో జిల్లాలో రైతు ఉద్యమానికి తీరని లోటు అని జిల్లా సిపిఐ నాయకులు నాగరాజు పేర్కొన్నారు. పెనుమూరు మండలం పెరుమాళ్ళ కండ్రిగ గ్రామంలో మృతి చెందిన రైతు నాయకుడు వెంకటాచలపతి నాయుడు ఇంటికి వెళ్ళి జిల్లా సిపిఐ నాయకులు నాగరాజు, కె.శివారెడ్డిలు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చిత్తూరులో సహకార సంఘాలతో నడుస్తూ పేరు ప్రఖ్యాతులు గాంచిన విజయ పాల డైరీని తెరచి పాడి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వంతో విభిన్న రూపాల్లో పోరాటాలు చేస్తూ విజయ డైరీ తెరిచే వరకు తన కాళ్ళకు చెప్పులు, ఒంటిపై చొక్కా వేసుకోకుండా ఎండనక, వాననక ఉద్యమం సాగిస్తూ అరెస్టులైనా లెక్కచేయకుండా తన చివరి శ్వాస వున్నంత వరకు పోరాడి మృతి చెందిన రైతు నాయకుడు వెంకటాచలపతినాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి శివారెడ్డి, నాయకుడు గోపినాథ్, కె.మణి, పి.రఘు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆశీస్సులు ఉండాలి

**– ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మే 7 ప్రభాతవార్త**



రాష్ట అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడుపై తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కోరారు. గురువారం తిరుపతిలో శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశలో నడిపించేందుకు ఆయనకు మరింత శక్తి ప్రసాదించాలని వారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు, తోడు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అంతకుముందు అమ్మవారి ఆలయంలో ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్లకు ఘనస్వాగతం లభించింది. దర్శనం అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## నూతన పైపులైను ఏర్పాటుతో సమస్య పరిష్కారం

**శాంతిపురం, మే 7 ప్రభాతవార్త**



మండలంలోని కర్లగట్ట గ్రామంలో గత పది రోజు లుగా ప్రజలకు నీరు సరఫ రా కాక ఇబ్బందులకు గుర య్యారు. దీంతో సమస్యను ఎంపిడిఒ ఎపిఆర్ కుమార్ దృష్టికి గ్రామస్తులు, నేతలు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపిడిఒ గ్రామాన్ని సందర్శించారు. బోరు నుంచి నీరు ట్యాంకుకు వెళ్లక డైరెక్టుగా సరఫరా అవుతుండడం గుర్తించారు. దీంతో ఎంపిడిఒ స్పందించి నీళ్ల ట్యాంకును మళ్లించి నూతనంగా పైపులైను వేయించారు. దీంతో సుమారు 250 కుటుంబాలకు సమస్య తీరిందన్నారు. గ్రామస్తులు ఎంపిడిఒకు ధన్యవాదాలు తెలిపారు.

# వైద్య రంగంలో పరిశోధనలకు శాస్త్రీయ దృక్పథం

**– ఎఐఎంఎస్‌ఆర్ వర్క్‌షాప్‌లో వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ వినోద్‌భట్**

**చిత్తూరుహెల్త్, మే 7 ప్రభాతవార్త:**



వైద్య రంగంలో పరిశోధనలకు శాస్త్రీయ దృక్పథం, నిరంతర అధ్యయనం ఎంతో అవసరమని ది అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ వినోద్‌భట్ అన్నారు. చిత్తూరు అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్‌లో గురువారం పిజి విద్యార్థుల కోసం నిర్వహించిన రెండు రోజుల వర్క్‌షాప్‌ను విసి డాక్టర్ హెచ్ వినోద్‌భట్ ప్రారంభించి మాట్లాడారు. పరిశోధన అనేది కేవలం థీసిస్ పూర్తి చేయడానికే కాకుండా సమాజానికి ఉపయోగపడేలా అవుట్‌పుట్, నాణ్యమైన పబ్లికేషన్లు అందించాలనే లక్ష్యంతో సాగాలన్నారు. అపోలో యూనివర్సిటీలో నిరంతరాయంగా నిర్వహిస్తున్న అకడమిక్ వర్క్‌షాప్‌లలో ఇది కీలకమైన వర్క్‌షాప్ అన్నారు. ఎథిక్స్, రీసెర్చ్, మెథడాలజీ, శాస్త్రీయ ఆలోచన విధానం వంటి అంశాలపై వైద్య విద్యార్థులకు సమగ్ర అవగాహన అవసరమన్నారు. అలాగే ప్రతి పరిశోధనలో కమిట్‌మెంట్, కంటెంట్, నాణ్యత, నిరంతర అధ్యాయనం ప్రధానమన్నారు. ఎండి, పిహెచ్‌డి వంటి ఉన్నత విద్యా కోర్సుల్లో పరిశోధన కీలక భాగమని, విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మరో వైస్ ఛాన్సలర్ డాక్టర్ నితిన్ ఎం.నగర్కర్ మాట్లాడుతూ వైద్య రంగంలో పరిశోధనకు అత్యంత ప్రాధాన్యం వుందన్నారు. అపోలో లాంటి మల్టీస్పెషాలిటీ విద్యాసంస్థలు అకడమిక్ ఎక్స్‌లెన్స్‌తో పాటు క్లినికల్, బేసిక్ రీసెర్చ్‌లకు బలమైన వేదికగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎంఎస్‌ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె.ఆగస్టీన్, అసోసియేట్ డీన్(రీసెర్చ్) డాక్టర్ ఉషా ఎస్ ఆడిగ, ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ సచిదానంద ఆడిగ, కమ్యునిటీ మెడిసన్ విభాగ అదనపు ప్రొఫెసర్ డాక్టర్ సి.శ్రావణదీప్తి, సైకియాట్రీ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్‌జయప్రియ,డివిఎల్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

### వైద్యవిద్యకు బేసిక్ సైన్స్ పునాది

**– అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్.వినోద్‌భట్**

వైద్య విద్యకు బేసిక్ సైన్స్ అనేది పునాది అని అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ వినోద్‌భట్ అన్నారు. అపోలో నాలెడ్జ్ సిటీలో గురువారం దక్షిణ భారత స్థాయి ఇంటర్‌స్టేట్ ఫిజియాలజీ పోటీలు 'ఫిజియోక్వెస్ట్–2026' ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో దక్షిణాది నాలుగు రాష్ట్రాల నుండి వచ్చిన మెడికల్ విద్యార్థులు పాల్గొని కేస్ బేస్ట్ లెర్నింగ్‌కు సంబంధించిన వినూత్న ప్రాజెక్టులు, ఎగ్జిబిట్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మరో వైస్ ఛాన్సలర్ డాక్టర్ నితిన్ ఎంనగర్కర్, ఎఐఎంఎస్‌ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె.ఆగస్టీన్, ఫిజియాలజీ విభాగాధిపతి, ఆర్గనైజింగ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రమ్య ఆర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ విజేత, న్యాయ నిర్ణేతలు డాక్టర్ శరణ్ బి సింగ్, డాక్టర్ శశికళ, అంతర్గత న్యాయ నిర్ణేతలు, అధ్యాపకులు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి మెడికల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## సంజీవని ప్రాజెక్టు కుప్పంలో సక్సెస్

**– సిఎం చంద్రబాబుకు వివరించిన కలెక్టర్ సుమిత్‌కుమార్ !!**

**కుప్పం, మే 7 ప్రభాతవార్త**



కుప్పం నియోజకవర్గంలో సిఎం చంద్రబాబునాయుడు ప్రారంభించిన టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ (సంజీవని) ప్రాజెక్టు విజయవంతం అయిందని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం రాజధాని అమరావతిలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సంజీవని ప్రాజెక్టు విజయవంతంపై సిఎం చంద్రబాబుకు వివరించారు. సంజీవని ప్రాజెక్టును ట్రిబిటల్ మోడల్‌గా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పల్లెల్లో ఉండే ప్రజలు నేరుగా నిపుణులైన వైద్యులతో వీడియో కాల్‌లో మాట్లాడేలా వి-పాడ్ సౌకర్యం కల్పించామన్నారు. స్థానికంగా ఉండే నర్సులు, హెల్త్ కో ఆర్డినేటర్లు రోగులకు ముందుగా కౌన్సిలింగ్ ఇచ్చి టెలీ కన్సల్టేషన్ చేయిస్తున్నారన్నారు. రోగుల వివరాలు డిజిటలైజ్ చేయడంతో పాటు వారికి ఐడి ఇవ్వడంతో పాటు అభకార్డులతో అనుసంధానం చేయిస్తున్నట్లు వివరించారు. అలాగేగర్భిణీస్త్రీలకుప్రత్యేకంగాఆన్‌లైన్ ద్వారా యోగా సెషన్లు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

## విద్యుత్ బకాయిలదారులకు వన్ టైం సెటిల్మెంట్

**రామకుప్పం, మే 7 ప్రభాతవార్త**



మండలంలోని విద్యుత్ బకాయిలదారులకు వన్ టైం సెటిల్మెంట్ సద్వినియోగం చేసుకోవాలని రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్ తెలిపారు. వన్ టైం సెటిల్మెంట్ మే 6 నుంచి 20 తేది వరకు ఉంటుందన్నారు.రూ: 1001 నుంచి 2000 దాకా ఉంటే 10శాతం రాయితీ, 2001 నుంచి 3000 దాకా ఉంటే 15 శాతం, 3001 పైబడిన బకాయిదారులకు 20 శాతం రాయితీ అందిస్తామన్నారు. రెస్కో పరిధిలోని గృహాలకు గృహాలు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ వన్ టైం విద్యుత్తు వినియోగదారులు ఈ అవకాశాన్ని తీసుకోవాలన్నారు.

## చెత్త సేకరణతో ఆరోగ్య పరిరక్షణ

**రామకుప్పం, మే 7 ప్రభాతవార్త**



ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకొని చెత్త సేకరణ చేసి పంచాయతీ వాహనాలను అప్పగించడంతో మంచి ఆరోగ్యంగా పొందవచ్చని టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మణింద్రం పంచాయతీలో ఎక్కడలేని విధంగా చెత్తనివ్వు... గిఫ్ట్ పట్టు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏప్రిల్ నెలరోజుల పాటు చెత్త ఇచ్చినట్టు సామాజిక మధ్యమాలు (వాట్సప్ గ్రూపులో) పెట్టినందుకు మూడు ఖరీదైన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరయ్య, ఎంపీపీ సులోచన గుర్రప్ప, కార్యదర్శి కామరాజు నాయక్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ నాయక్, ఎంపీటీసీ అరుణ జ్ఞాన శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు టీవీ రవి ,శ్రీరాములు రెడ్డి, యూనిట్ ఇన్చార్జి మంజునాథ్ రెడ్డి, కో యూనిట్ ఇంచార్జ్ రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌ను ఢీ కొట్టిన ట్రాక్టర్

**పూతలపట్టు, మే 7, ప్రభాతవార్త**



పూతలపట్టు మండలం రంగంపేట క్రాస్ ఫ్లైఓవర్ సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం ఈ సంఘటన చోటు చేసుకుంది. వివరాలు మేరకు చిత్తూరు నుంచి తిరుపతికి రోగిని తీసుకెళ్తున్న అంబులెన్స్‌ను సర్వీస్ రోడ్డులో వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో అంబులెన్స్ బోల్తా పడింది. రోగితో సహా వాహనంలో ఉన్నవారంతా స్వల్ప గాయాలతో బయటపడినట్లు సమాచారం. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. దీనిపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## రైతుల సమక్షంలోనే భూముల రీ-సర్వే

**– జిల్లా సర్వేశాఖ ఎడి జయరాజ్**

**తవణంపల్లి, మే 7 ప్రభాతవార్త:**
భూముల రీ–సర్వేను రైతుల సమక్షంలోనే నిర్వహించాలని జిల్లా సర్వేశాఖ ఎడి జయరాజ్ స్పష్టం చేశారు. తవణంపల్లి మండలంలో జరుగుతున్న భూముల రీ–సర్వేను గురువారం జిల్లా సర్వేశాఖ ఎడి జయరాజ్ తనిఖీ చేశారు. తవణంపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో జరుగుతున్న గ్రౌండ్ ట్రూ థింగ్ భూముల రీ–సర్వేను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. భూముల రీ–సర్వేకు ముందు రైతులకు నోటీసులు ఇస్తున్నారా! లేదా! సర్వే సక్రమంగా జరుగుతున్నదా! లేదా! అని సర్వే ఎడి జయరాజ్ రైతులను అడిగి తెలుసుకున్నారు. ఇకపైసి యాప్ ద్వారా తప్పనిసరిగా చేయాలని గ్రామ సర్వేయర్లకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి విఆర్‌ఓలు, విఆర్‌ఎలు గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు సర్వేకు సకాలంలో హాజరై ఈమ ఆధీనంలో వున్న భూముల గట్లను చూపిస్తే సర్వే త్వరితంగా పూర్తవుతుందన్నారు. మండల, గ్రామ సర్వేయర్లతో ఆయన మాట్లాడుతూ నిర్ణీత గడువులోపు రీ–సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. పైమాఘం, పుణ్యసముద్రం గ్రామాలకు సంబంధించిన రీ–సర్వే వెక్టరైజేషన్ పనిని తహసిల్దారు కార్యాలయంలో వెరిఫై చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ సర్వే ఎం.కృష్ణమూర్తి, మండల ప్లాంట్ సర్వే అధికారి మురళీ తదితరులు పాల్గొన్నారు.

## రైతు నాయకుడు వెంకటాచలపతి మృతదేహానికి నివాళి

**గుడిపాల, మే 7 ప్రభాతవార్త:**



రైతు నాయకుడు వెంకటాచలపతి నాయుడు మృతదేహానికి గుడిపాల ఎంపిపి గొళ్ళ హరిప్రసాద్ చౌదరి గురువారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. రైతు ఉద్యమ నాయకులు వెంకటాచలపతినాయుడు బుధవారం మృతి చెందడంతో ఆయన మృతదేహంను దహనక్రియల నిమిత్తం పెనుమూరు మండలం పెరుమాళ్లకండ్రిగ గ్రామంలోని ఆయన స్వగృహంలో వుంచారు. ఈ సందర్భంగా ఎంపిపి గొళ్ళ హరిప్రసాద్ చౌదరి మాట్లాడుతూ రైతు సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి చిత్తూరు గాంధీగా గుర్తింపు తెచ్చుకున్న వెంకటాచలపతినాయుడు అందని విడచి వెళ్ళడం దురదృష్టకరమన్నారు. ఈ సందర్భంగా అమ్మఒడి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మనాభనాయుడు తదితరులు వెంకటాచలపతినాయుడు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## ద్రవిడ వర్సిటీలో అధ్యాపక నియామక నోటిఫికేషన్ రద్దు

**కుప్పం, మే 7 ప్రభాతవార్త**



ద్రవిడ విశ్వవిద్యాలయంలో 24 అధ్యాపకుల పోస్టుల భర్తీకి గాను 2023లో జారీ చేసిన నోటిఫికేషన్‌ను ఉపసంహరించినట్లు రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్ తెలిపారు. ద్రవిడ వర్సిటీ పాలకమండలి తీర్మానం, ప్రభుత్వం జారీ చేసిన జిఒ నెం 68 ప్రకారం రద్దు చేశామన్నారు. 2023 నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వారి దరఖాస్తు రుసుంలను తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి వర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

# తిరుపతి డివిజన్

## ఎస్పీఎంవీవీలో డీఎస్టీ ఎస్టీఐ హబ్ ప్రాజెక్ట్

యూనివర్సిటీ(తిరుపతి) ,మే 7ప్రభాతవార్త:




పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఎస్పీఎంవీవీ "పట్టు పరిశ్రమ, వ్యవసాయం జీవనోపాధులలో సాంకేతికత ఆధారిత వినూత్న పద్ధతులలో ఎస్టీఐ హబ్" అనే పేరుతో డీఎస్టీ ఎస్టీఐహబ్ ప్రాజెక్ట్ కింద ప్రాజెక్ట్ సిబ్బంది నియామకాల కోసం ఒక ప్రకటనను విడుదల చేసింది. బయోసైన్సెస్ సెరికల్చర్ విభాగం , హోమ్ సైన్స్ విభాగంలో ప్రాజెక్ట్ అసోసియేట్ రెండు పోస్టులు ,ల్యాబ్‌టెక్నికల్‌ఫీల్డ్ అసిస్టెంట్ రెండు పోస్టులతో సహా మొత్తం నాలుగు పోస్టుల కోసం విశ్వవిద్యాలయం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ పోస్టులు ప్రారంభంలో ఒక సంవత్సరం కాలానికి ఉంటాయి . ప్రాజెక్ట్ పూర్తయ్యే వరకు (2026-2029) పనితీరు ఆధారంగా పొడిగించబడవచ్చు. అర్హత ,ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరణాత్మక సీవీని, సహాయక పత్రాలను , ఒక కవరింగ్ లెటర్‌ను ప్రధాన పరిశోధకుడికి ఈమెయిల్ ద్వారా సమర్పించవలసి ఉంటుంది. దరఖాస్తులను సమర్పించడానికి మే 30 గడువు. ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థుల వివరాలు వారి ఇమెయిల్/మొబైల్ ద్వారా తెలియజేయబడతాయి.
మరిన్ని వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎస్‌పిఎంవివి.ఎసి.ఇన్"ను చూడాలని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే భానుప్రకాష్

వడమాలపేట, మే 7 ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. వడమాలపేట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల సన్మాన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ నేడు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రైవేటు విద్యార్థులతో పోటీ పడి మార్కులు సాధిస్తున్నారని, ఇది అభినందనీయమన్నారు. భవిష్యత్ ప్రభుత్వ పాఠశాలలదేనని, తల్లిదండ్రులు అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని సూచించారు. పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన వినితకు పది వేలు, రెండవ స్థానంలో ఉన్న జ్ఞానశ్రీకి ఐదు వేలు నగదు బహుమతిని అందజేశారు. పాసైన విద్యార్థులందరిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు చంద్రశేఖర్‌రెడ్డి, పద్మావతి, ప్రధానోపాధ్యాయులు కరుణ నవనీతం, జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, జిల్లా నాయకులు ధనంజయులు నాయుడు, లక్ష్మిప్రసన్న, హేమావతి, శివరాయల్, శేషాద్రి యాదవ్, బాబు సాహెబ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల

తిరుపతి విద్య, మే 7 ప్రభాత వార్త




ప్రతిష్టాత్మకమైన తిరుమల తిరుపతి దేవస్థానములచే నడుపబడుతూ , స్వయం ప్రతిపత్తి కలిగిన శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ , పీజీ కళాశాలలో ఈ సంవత్సరంలో డిగ్రీ చదువుతున్న రెండవ సంవత్సరం విద్యార్థినులకు 16 ఏప్రిల్ నుండి 29 ఏప్రిల్ 2026 వరకు జరిగిన నాలుగవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి నారాయణమ్మ విడుదల చేశారు. పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినులకు, సంబంధిత అధ్యాపకులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలియచేశారు. ఈ పరీక్షలలో 97 శాతం విద్యార్థినిలు ఉత్తీర్ణతను సాధించారని, 13 విభాగాలు 100 శాతం ఉత్తీర్ణతను సాధించాయని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎ విద్యుల్లత తెలిపారు.స్వయం ప్రతిపత్తిని సాధించి ఈ పరీక్షలు నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన తిరుమల తిరుపతి దేవస్థానముల కార్య నిర్వాహణాధికారి కి, సంయుక్త కార్య నిర్వాహణాధికారి కి, విద్యాశాఖాధికారికి, సంబంధిత విభాగాధికారులకు కళాశాల ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఫలితాల విడుదల కార్యక్రమంలో డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ జి భద్రమణి, డాక్టర్ సి దివ్యవాణి, సూపరింటెండెంట్ శాంతి, నీలదాస్, ఎగ్జామినేషన్ మెంబెర్స్ జి సుధాకర, చంద్రశేఖర్, లక్ష్మయ్య, డా సునీత, డా సరిత, డా శిరీష, శైలజ, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## పిల్లమేడులో ఒక నెల ఒక గ్రామం కార్యక్రమం

తొట్టంబేడు మే 7 ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారులకు ప్రతి మండల స్థాయి అధికారులకు నెలకు ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని ఆ గ్రామాన్ని నెలలో నాలుగు సార్లు సందర్శించాలని ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. దీనినే గ్రామ సందర్శన ప్రజా సమస్యల పరిష్కారం అనే పేరుతో కూడా పిలుస్తారు. అందులో భాగంగా గురువారం తొట్టంబేడు మండలం పిల్లమేడులో ఒకటవ వారం తహశీల్దార్ భారతి,ఎంపీడీవో పి సురేంద్రనాథ్,ఇరిగేషన్ ఏఈ పంచాయతీ కార్యదర్శులు వ్యవసాయ అధికారి, వైద్యాధికారి ,సచివాలయ సిబ్బంది పర్యటించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ భారతి మాట్లాడుతూ ఒకటవ వారం లో ఈ గ్రామ సభల నుంచి అర్జీలు సమస్యలు స్వీకరణ అదే విధంగా రోడ్లు ,డ్రైనేజీ విద్యుత్ ,మంచినీరు వంటి సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రెండవ వారంలో ఇచ్చిన అర్జీలపై పురోగతి సచివాలయాలు,పాఠశాలలు,అంగన్వాడి హెల్త్ సెంటర్లు తదితర వాటిపై తనిఖీలు చేస్తామన్నారు. ఇక మూడో వారంలో సంక్షేమ పథకాలు పెన్షన్, రైస్ కార్డ్,ఇల్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే వాటిపై, నాలుగో వారంలో ఆ నెలలో వారంలో వచ్చిన సమస్యల్లో ఎన్ని పరిష్కారమయ్యాయి, పెండింగ్ ఎన్ని ఉన్నాయి అనే వాటిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కలెక్టర్ కి నివేదికను అందజేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. మండల ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ మేరకు పిల్లమేడు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 20 నుంచి 30 అర్జీలను స్వీకరించామని అందులో కొన్నింటిని పరిష్కరించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు తొట్టంబేడు మండల అధ్యక్షుడు రాజనాయుడు, కొర్రపాటి వాసు నాయుడు లు ఉన్నారు.

## భూనిర్వాసితులకు త్వరలో నష్టపరిహారం

జే.సీ. ఆదర్శ్ రాజేంద్రన్

**రామకుప్పం, మే 7 ప్రభాతవార్త** రామకుప్పం మండల సరిహద్దులో ఏర్పాటు కానున్న విమానాశ్రయం కు సంబంధించి మిగిలి ఉన్న భూనిర్వాసితులకు త్వరలో నష్టపరిహారం అందజేయనున్నట్టు జిల్లా జాయింట్ కలెక్టరు ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. గురవారం ఆయన ఈ విషయమై రామకుప్పం తహశీల్దారు కార్యాలయంలో రెవిన్యూ అధికారులతో సమావేశమయ్యారు. భూనిర్వాసితులకు సంబంధించి నష్టపరిహారం అందించేందుకు రికార్డులు, నివేదికలు సత్వరం సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జూలై మొదటి వారంలో విమానాశ్రయంకు శంకుస్థాపన జరిగే అవకాశముందని, ఆ లోపు భూమినిర్వాసితులందరికీ నష్టపరిహారం చెల్లించేలా అన్ని చర్యలు పూర్తి చేయాలని ఆయన సూచించారు.

## నెలకు ఒక గ్రామం చొప్పున పరిష్కారం చేస్తా : తహసీల్దార్

సత్యవేడు, మే 7 ప్రభాతవార్త:



రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రభుత్వం వినూత్నంగా ఒక నెల ఒక గ్రామం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తిరుపతి జిల్లా సత్యవేడు తహసీల్దార్ శివప్రసాద్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఎన్ఆర్ అగ్రహారం గ్రామంలో అధికారుల బృందం ఒక నెల ఒక గ్రామం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగకుండా ఒక నెల ఒక గ్రామం కార్యక్రమంలో వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను పరిశీలించి అప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా భూములకు సంబంధించిన ముటేషన్, రీ సర్వే, హద్దులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, 22ఏ జాబితా, చుక్కల భూములు తదితర సమస్యలపై వినతులు సమర్పించుకోవచ్చునని ఆయన వివరించారు. కార్యక్రమంలోమండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు, ఆర్ఐ నరేంద్రరెడ్డి, సర్వేయర్ తంగరాజ్, వీఆర్వో విక్రాంత్, దేవాదాయ శాఖ అధికారి లత తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడును వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య

### సంత తాకిడి-నిత్యం భారీ వాహనాల హడావిడి,నరోడ్లపై పెరుగుతున్న ఆక్రమణలు

సత్యవేడు, మే 7 ప్రభాతవార్త:

సత్యవేడు పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. రోడ్ల మీద ఎక్కడబడితే అక్కడ వాహనాలు ఆపేస్తున్నారు. మూడు రోడ్ల కూడలి ప్రాంతాల్లో వాహనాలు ఇరుక్కుపోతున్నాయి. ఇక బస్టాండ్ ప్రాంతంలో అయితే ఉదయం, సాయంత్రం వేళలో కనీసం ద్విచక్రవాహనాలు కూడా ఎక్కడబడితే అక్కడ ఇరుక్కుపోతున్నాయి. ఇక రోడ్ల మీద ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. రోడ్లు భవనాల శాఖ అధికారులు పత్తా లేకుండా పోయారు. దాంతో ఇబ్బందులు తప్పడం లేదని పట్టణ వాసులు వాపోతున్నారు. ట్రాఫిక్ సమస్యలను చక్కదిద్దే అధికారులు కూడా కనిపించడం లేదని వాహన చోదకులు లబోదిబోమంటున్నారు. దీనికి తోడు మరో వారం రోజుల్లో గంగజాతర జరగనుంది. వాటికి బందోబస్తు, ఇతర ఏర్పాట్లు, ట్రాఫిక్ విషయాలు ఎలా ఉంటుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బాధితులను అన్నీ విధాలుగా ఆదుకుంటాం : ఎమ్మెల్యే

నాగలాపురం, మే 7 ప్రభాతవార్త:



బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటా మని ఎమ్మెల్యే ఆదిమూలం స్పష్టం చేశారు. గురు వారం మధ్యాహ్నం పిచ్చాటూరు టీడీపీ కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన 9 మంది బాధితులకు రూ.4.11 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందులో పిచ్చాటూరుకు చెందిన జి.శరవణకు రూ.77,797లు, జి.సత్యమూర్తికి రూ.43,795లు, పార్థీబన్‌కు రూ.35,000ల చెక్కులు అందించారు. అలాగే నారాయణవనం మండలానికి చెందిన టి.వీర రాఘవులుకు రూ.42,205లు, కె.శివకుమార్‌కు రూ.18 వేలు, కేవీబీ పురం మండలానికి చెందిన కె.వెంకటేశ్వరులకు రూ.54,132లు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఇక నాగలాపురం మండలానికి చెందిన ఎం.మునికృష్ణయ్యకు రూ.25,178లు, సత్యవేడు మండలం చెరివి గ్రామానికి చెందిన శ్రీనివాసులుకు రూ.57,376లు, శ్రీకాళహస్తి ఎంఎం వాడకు చెందిన పి.పద్మావతికి రూ.57,239లు విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే అందించారు.ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, ఎస్.ఎం.సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దురాజు, రవిరెడ్డి, డిల్లీబాబు, నాగలాపురం మాజీ ఎంపీపీ మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఒక గ్రామం ఒక నెల భూ సమస్యల పరిష్కారానికి కొత్త కార్యక్రమం

పుత్తూరు రూరల్, మే 7 ప్రభాతవార్త:



పుత్తూరు మండలం ఉత్తరపు కండ్రిగ గ్రామంలో ప్రజల వద్దకే రెవెన్యూ, ఇతర అధికారులు ప్రతి గురువారం రాష్ట్రంలో రైతాంగం భూ యజమానులు ఎదుర్కొంటున్న తీవ్రమైన భూ సమస్యల పరిష్కారంపై రెవెన్యూశాఖ స్పష్టమైన కార్యాచరణ రూపొందించింది. ఒకే నెల ఒకే గ్రామం కార్యక్రమం ఉత్తరపు కండ్రిగలో జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వరులు, మండల సర్వేయర్ శేషంరాజు, వీఆర్వో ప్రేమలత, రూరల్ పార్టీ అధ్యక్షుడు అరవ బాలాజీ, ప్రధాన కార్యదర్శి హేమంత్‌కుమార్, టీడీపీ నాయకులు విజయ్‌ప్రకాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు

తిరుపతి,మే 7ప్రభాతవార్త:




తిరుపతి ప్రధాన తపాలా కార్యాలయం వద్ద గురువారం ఉదయం విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని బిజెపి రాష్ట్ర మాజీ కార్య వర్గ సభ్యుడు గుండాల గోపీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ రవీంద్రనాథ్ ఠాగూర్ భారతీయ సాహిత్యానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన మహాకవి అని కొనియాడారు."గీతాంజలి" రచనకు నోబెల్ బహుమతి అందుకొని భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లోక ప్రభాకర్ నాయుడు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, జయంత్ కుమార్, మిట్టపల్లి బ్రహ్మానంద రెడ్డి, రామ్ కుమార్, రవి, డీఎంకే గణేష్ రాయల్, గురునాథ నాయుడు, ప్రసాద్, చంగల్ రాయులు, రంగస్థలి కార్యదర్శి కేఎన్ రాజా పాల్గొన్నారు.

## ముగ్గురికీ డాక్టరేట్‌ల ప్రదానం



తిరుపతి విద్య,మే 7ప్రభాతవార్త: వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మగ్గురు పరిశోధకులకు డాక్టరేట్ ప్రదానం చేశారు. వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వాణిజ్యశాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని ఉప్పలపాటి. కల్పనా కుమారికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ బి. రాజమాణిక్యం తెలిపారు. కామర్స్ విభాగానికి చెందిన ఆచార్యులు పి. మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో"భారతదేశంలోని ప్రభుత్వ రంగ పెట్రోలియం కంపెనీల ఆర్థిక పనితీరు" అనే అంశంపై ఆమె తన పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రభుత్వ రంగ పెట్రోలియం సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, వాటి ఆర్థిక పనితీరుపై సమగ్ర అధ్యయనం చేయడం అత్యంత ప్రాధాన్యమైందని పేర్కొన్నారు. ఈ పరిశోధన ఆ సంస్థల పనితీరు విశ్లేషణకు, విధాన నిర్ణయాలకు మరియు భవిష్యత్ వ్యూహాల రూపకల్పనకు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. అదనంగా, ఆమె జాతీయ అంతర్జాతీయ స్థాయి పరిశోధనా జర్నల్స్‌లో అనేక పరిశోధనా పత్రాలను ప్రచురించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వాణిజ్యశాస్త్రం , ఇతర విభాగాలకు చెందిన ఆచార్యులు, పరిశోధకులు మరియు విద్యార్థులు ఉప్పలపాటి కల్పనా కుమారిని అభినందించారు.

జూవాలజీ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి గోర్ల శశికాంత్ రెడ్డికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ బి. రాజమాణిక్యం తెలిపారు. జూవాలజీ విభాగంలో ప్రొఫెసర్ వై. సునీత మార్గదర్శకత్వంలో "ఎఫెక్ట్ ఆఫ్ హీమియోనిటిస్ అరిఫోలియా ప్లాంట్ ఎక్స్‌ట్రాక్ట్స్ ఆన్ ది ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ సెలెక్టెడ్ అపోప్టోటిక్ జీన్స్ ఇన్ బ్రెస్ట్ క్యాన్సర్" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. ఈ పరిశోధనలో హీమియోనిటిస్ అరిఫోలియా మొక్క ఎక్స్‌ట్రాక్ట్స్ బ్రెస్ట్ క్యాన్సర్‌లో అపోప్టోటిక్ జీన్ల వ్యక్తీకరణపై చూపే ప్రభావాన్ని విశ్లేషించినట్లు తెలిపారు. గోర్ల శశికాంత్ రెడ్డి పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్‌లో అనేక పరిశోధనా పత్రాలను ప్రచురించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జూవాలజీ ఇతర విభాగాలకు చెందిన ఆచార్యులు, పరిశోధకులు,విద్యార్థులు గోర్ల శశికాంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

**-అనిల్ కుమార్‌కు డాక్టరేట్ :**

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వాణిజ్యశాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి అద్దంకి అనిల్ కుమార్ కు పీహెచ్‌డీ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా'కట్ట్ బి. రాజమాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్ విభాగంలో ఆచార్య మామిళ్ళ రాజశేఖర్ గారి మార్గదర్శకంలో "ఫైనాన్షియల్ ఫంక్షనింగ్ ఆఫ్ సెలెక్ట్ వెంచర్ కాపిటల్ బ్యాక్డ్ లిస్టెడ్ కంపెనీస్ ఇన్ ఇండియా ఎ స్టడీ డ్యూరింగ్ ప్రీ అండ్ పోస్ట్ లిస్టింగ్" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. ఆయన పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్లలో అనేక పరిశోధనా పత్రాలను ప్రచురించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వాణిజ్య శాస్త్రం ,ఇతర విభాగాలకు చెందిన ఆచార్యులు, పరిశోధకులు మరియు విద్యార్థులు అద్దంకి అనిల్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

## ఒక నెల ఒక గ్రామం నాలుగు విడతలు సందర్శనలు

### భూ సమస్యల పరిష్కార వేదిక, తహశీల్దార్ దుద్దెల అమరేశ్వరి




చంద్రగిరి, మే 7 ప్రభాతవార్త: రైతుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా "ఒక నెల ఒక గ్రామం నాలుగు విడతలు సందర్శనలు" కార్యక్రమం భూ సమస్యల పరిష్కార వేదిక వంటిదని తహశీల్దార్ దుద్దెల అమరేశ్వరి అన్నారు. మండల పరిధిలోని శానంబట్ల పంచాయతీలో గురువారం ఒక నెల ఒక గ్రామం నాలుగు విడతలు సందర్శించడం కార్యకమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఓఆర్, వెబ్ ల్యాండ్, సరిహద్దు వివాదాలు, దారి సమస్యలు, సదాబైనామా, నోషనల్ ఖాతాలు, సర్వేనంబర్ల అనుసంధాన లోపాలను సవరించడం, కుటుంబ సభ్యుల నడుమ వివాదాలను పరిష్కరించడం వంటి వాటికి ఈ కార్యక్రమం చక్కటి వేదిక కాగలదన్నారు. రెవెన్యూ సమస్యలను వివాదరహితంగా పరిష్కరించుకోవడానికి ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో ముందుకు రావాలన్నారు. భూ సమస్యలకు సంబంధించి ఒక అర్జీ వ్రాసుకుని అర్జీతో పాటు ఆదార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత భూ రికార్డులు జిరాక్స్‌లను జతచేసి అధికారులకు అందజేయాలన్నారు. 30 రోజుల్లోపు సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఇళ్ళ స్థలాలు, మ్యుటేషన్స్, దారి సమస్యలు, వాగు పొరంబోకు ఆక్రమణలు, కోర్టు వివాదాలకు సంబంధించిన అంశాలపై అర్జీలు అందజేసినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సురేష్‌బాబు, ఆర్ఐ నీలిమ, విఆర్ఓ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి లావణ్య, టిడిపి మండల ఉపాధ్యక్షుడు శానంబట్ల తులసిరెడ్డి, శంకర్ యాదవ్, ధర్మయ్యగారి దేవేంద్ర రెడ్డి, శంకర్ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ మత దైవారాధనను విస్తృత పరచడమే లక్ష్యం.!

### ఎస్ఏఎస్ఎస్ జిల్లా నూతన అధ్యక్షుడు చక్రాల మురళీకృష్ణ



**చంద్రగిరి, మే 7 ప్రభాతవార్త:** హిందూ మత దైవారాధనను విస్తృత పరుస్తూ ప్రతి ఒక్కరి దరికి చేర్చడం శబరి మల అయ్యప్ప సేవా సమాజం లక్ష్యమని కమిటీ నూతన జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. స్థానిక విజయ నగర్ కాలనీలో గురువారం శబరి మల అయ్యప్ప సేవా సమాజం తిరు పతి జిల్లా నూతన కమిటీ ఏర్పాటు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎస్ఏఎస్ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ.శ్రీనివాస రావు పర్యవేక్షించారు. నూతన కమిటీలో జిల్లా అధ్యక్షుడు చక్రాల మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి సి.మునిశేఖర్, కోశాధికారి కె.యువరాజ్, గౌరవ అధ్యక్షుడు చేగు ముని లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు పి.నవీన్, ఎస్.మోహన్, సహాయ కార్యదర్శులు కె.సతీష్‌కుమార్, బి.రాజ్‌కుమార్, టి.పురుషోత్తం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ మత ప్రాశస్త్యాన్ని ప్రతి ఇంటికీ చేరవేయడానికి కమిటీ కృషి చేస్తుందన్నారు. అనంతరం నాగయ్యగారి పల్లి వద్ద గల అరుణోదయా వృద్ధాశ్రమంలో వయో వృద్ధులకు అల్పాహారంపంపిణీ చేశారు.

## గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

ఆర్‌డిఓ రామ్మోహన్




**రామచంద్రాపురం, మే 7 ప్రభాత వార్త:** గ్రామాల్లో భూ సమ స్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక రెవెన్యూ సదస్సులు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. గురువారం అనుప్పల్లి గ్రామంలో "ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యటనలు" అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ విభాగంలో వివాదరహితంగా సమస్యల పరిష్కరించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఆర్ఓఆర్, వెబ్ ల్యాండ్, సరిహద్దు వివాదాలు, దారి సమస్యలు, సదాబైనామా, నోషనల్ ఖాతాలు, ఎల్‌పిఎంల పాత సర్వేనంబర్లకు తప్పుడు అనుసంధానం లేకుండా చూడటం, కుటుంబ సభ్యుల నడుమ వివాదాలు లేకుండా చూడటం అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారని అన్నారు. అర్జీదారులు తమ అర్జీతో పాటు ఆదార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత భూ రికార్డులు జిరాక్స్‌లను అధికారులకు అందజేయాలన్నారు. 30 రోజుల్లోపు సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధుసూదన్ రావు, మాజీ ఎంపిపి బింధమాదవి, డిప్యూటీ తహశీల్దార్ అన్వర్‌భాషా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి

### ఒక నెల.... ఒక గ్రామం.... నాలుగు పర్యటనలు..



**రేణిగుంట, మే 7 ప్రభాతవార్త** గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ఒక నెల.. ఒక గ్రామం.. నాలుగు పర్యటనలు చేపట్టిందని రేణిగుంట తహసీల్దార్ శ్యాంప్రసాద్ తెలిపారు. రేణిగుంట మండలం శ్రీనివాస ఉదాసిపురం(ఎస్.యు పురం ) గ్రామంలో అన్ని శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఆయా శాఖల అధికారుల సమన్వయంతో తహసిల్దార్ శ్యాం ప్రసాద్, ఎంపీడీవో రవిచంద్ర సమక్షంలో ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యటనలకు సంబంధించి గ్రామ సభకు గురువారం శ్రీకారం చుట్టారు. అధికారులు ప్రజల వద్ద అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ శాఖకు ఎనిమిది అర్జీలు రాగా వీటిలో మూడు ఇంటి స్థలాలు, మూడు భూతగాదాలు, రెండు సర్వే లకు సంబంధించిన అర్జీలు తహసిల్దార్, పింఛను కోసం రెండు అర్జీలు ఎంపీడీవోకు సమర్పించారు. మండలంలోని ప్రతి గ్రామం నందు వారానికి ఒకసారి నెలకు నాలుగు పర్యాయాలు గ్రామ సభలు నిర్వహిస్తామని తహసిల్దార్, ఎంపీడీవో సంయుక్తంగా తెలిపారు. ప్రతి గ్రామంలో వారానికి ఒకసారి నాలుగు పర్యాయాలు సభలు నిర్వహించి ప్రజా సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి తమ పరిధిలోని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని తమ పరిధిలో లేని అర్జీలను ఉన్నతాధికారులకు పంపి వారి ఆదేశాల మేరకు సమస్యల పరిష్కారం చేస్తామని తెలిపారు. మండల సర్వేయర్ కరుణాకర్, మండలంలోని ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు...

## కోరం లేక వాయిదా పడిన మండల సర్వసభ్య సమావేశం....

**రేణిగుంట, మే 7 ప్రభాతవార్త** రేణిగుంట మండల సర్వసభ సమావేశం గురువారం కోరం లేక వాయిదా పడినట్లు ఎంపీడీవో రవిచంద్ర తెలియజేశారు. రేణిగుంట మండలంలో 21 మంది ఎంపీటీసీలు 1 కోఆప్షన్ సభ్యుడు ఉన్నారు. మొత్తం 22 మంది సభ్యులకు గాను 3 సభ్యులు హాజరవ్వడం వల్ల సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీవో రవిచంద్ర తెలిపారు. వాయిదా పడిన సమావేశాన్ని ఎప్పుడు నిర్వహించాలన్నది త్వరలో ప్రకటిస్తామన్నారు. మండల అభివృద్ధికి సంబంధించిన అనేక సమస్యలను ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకొచ్చి వాటిపై చర్చించి నిర్ణయాలు తీసుకునే మండల సర్వసభ సమావేశం వాయిదా పడడంపై ప్రజలు ప్రజా ప్రతినిధులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

తిరుచానూరు, మే 7 ప్రభాతవార్త



తిరుచానూరులోని శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి అన్నారు. తిరుచానూరు శాఖ గ్రంథాలయం నిర్వహించిన వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల సందర్శించిన చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి తో పాటు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. చైర్మన్ గురువారెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ శిబిరాల ద్వారా విద్యార్థులకు పుస్తక పఠనం విద్యార్థులకు అలవాటు చేయడం నాయకత్వ లక్షణాలు మంచి ఉపన్యాసకులుగా తీర్చిదిద్దడం కథలు చెప్పడం, యోగ, స్పోకెన్ ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్ డ్రాయింగ్ పరిసరాలను ఏ విధంగా శుభ్రంగా ఉంచుకోవాలో విధానాన్ని కంప్యూటర్ పరిజ్ఞానం యోగా ధ్యానం తదితర అంశాలను నేర్పిస్తామని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 11 గంటల వరకు శిబిరం కూటమి ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసింది అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కొని వారి సృజనాత్మకతను వెలికి తీయాలని లక్ష్యముతో మీ మేధాశక్తిని పెంచే విధంగా పని చేస్తోంది అన్నారు. ఈ యొక్క శిబిరాలను విద్యార్థులు 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్నవారు వినియో గించుకొని తమ యొక్క నైపుణ్యాన్ని పెంచుకోవాలని చైర్మన్ పిలుపునిచ్చారు. అంతకుముందు చైర్మన్ గురువారెడ్డికి తిరుచానూరు పార్టీ అధ్యక్షులు కిషోర్, క్లస్టర్ ఇంచార్జ్ మధు నాయుడు సురేష్ వివిధ స్థాయిలో ఉన్నటువంటి పార్టీ నాయకులు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు రాష్ట్ర వన్నీ కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి కలిసి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నాయకులు థామ సాయిరాం రాయల్, సురేష్ సాల్మన్ రాజు, జీవన్ కుమార్ పూర్ణచంద్ర, చందు, పెరుమాళ్, శేషాద్రి, కుప్పయ్య, వాసు, గ్రంథాలయ అధికారి శ్రీముఖి, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వేసవి వినోదం సమ్మర్ క్యాంప్



తడ, మే 6 ప్రభాతవార్త : జనవిజ్ఞాన వేదిక, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో వేసవి వినోదం అనే పేరుతో సమ్మర్ క్యాంపు ని మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ నాయక్ మండల విద్యాశాఖ అధికారి వేములు ప్రారంభించారు. ఎంపీడీవో మాట్లాడుతూ 15 రోజులు పాటుజరిగే ఈ కార్యక్రమంలో పిల్లలు పాల్గొని సెల్ ఫోన్లకు టీవీలకు దూరంగా ఉంటూ ఇలాంటి సమ్మర్ క్యాంపుల్లో విజ్ఞానాన్ని వినోదాన్ని పంచే ఆటలు పాటలు సైన్స్ ప్రయోగాలు ఒరిగామి స్పీడ్ మాథ్స్ కథలు ఇలాంటివి ఎన్నో కళలు ఆడుతూ పాడుతూ నేర్చుకోవచ్చునని ఈకార్యక్రమానికి తమపిల్లలను విధిగా పంపాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. అనంతరం జనవిజ్ఞానవేదిక ప్రచురించిన వేసవి వినోదం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు అగస్త్య ఫౌండేషన్ ఉపాధ్యాయులు పోలమ్మ నీరజ జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు వెంకట రమణయ్య జిల్లా కార్యదర్శి చెంగయ్య, మండల యూటీఎఫ్ అధ్యక్షులు సుధాకర్ రిసోర్స్ పర్సన్స్ నల్లు రమేష్, సతీష్ బాబు,సైన్స్ ఉపాధ్యాయులు షబ్బీర్ అహ్మద్, లిలియన్ లాంగ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో అప్రమత్తంగా ఉండాలి




సూళ్లూరుపేట, మే 7 ప్రభాతవార్త: వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దానికి తగ్గట్టుగా శీతల పానీయాలుకు బదులు మంచినీరు, మజ్జిగ, సేవించి వేసవి ఉష్ణోగ్రతల నుండి ఉపశమనం పొందాలని కోరుతూ స్థానిక శ్రీ గోకుల్ కృష్ణ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికులు, వృద్ధులు, ముఖ్యంగా చిన్నారులు వేసవిలో వడదెబ్బ బారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయనిదీన్ని దృష్టిలో ఉంచుకొని మండుటెండలో బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవగాహన కల్పించిన విద్యార్థులు అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.తమ కళాశాల విద్యార్థులు సేవాభావంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కళాశాల యాజమాన్యం తరపున బ్రహ్మయ్య,ప్రిన్సిపల్ ఎం.సురేష్, ఏవో మనోహర్లు అభినందించారు.

## వేసవిలో విద్యుత్ కోతలపై అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ కె. గురవయ్య**



సూళ్లూరుపేట, మే 7 ప్రభాతవార్త: వేసవిలో విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరా ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ కె గురవయ్య అన్నారు. గురువారం సూళ్లూరుపేట మండలాలులోని వివిధ సబ్ స్టేషనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆయన ఆయా మండలాల్లోని విద్యుత్ వినియోగదారులందరికీ ఈ వేసవి కాలంలో విద్యుత్ సరఫరా విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యుత్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా పీ.ఎం సూర్యఘర్ కింద మంజూరైన అన్ని సోలార్ కనెక్షన్స్‌ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు తిరుపతి ఎస్. ఈ ఆపరేషన్ సి. చంద్రశేఖర రావు, డి ఈ కన్స్ట్రక్షన్ కే. బాలాజీ, ఏ.ఈలు, కే. మురళి, కే. తేజో కిరణ్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



వెంకటగిరి, మే 7 ప్రభాతవార్త: ఫిర్యాదు రహిత గ్రామాల కోసం ఒక మాసం ఒక గ్రామం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ పి.శిరీష తెలిపారు. మండలంలోని సిద్దవరం గ్రామంలో తహసిల్దార్ ఆధ్వర్యంలో ఒక మాసం ఒక గ్రామం కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్థుల నుండి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గ్రామస్తులు ఫిర్యాదుల ద్వారా అధికారులకు తెలియజేశారు. పలు సమస్యలను అక్కడక్కడికి పరిష్కరించినట్లు తహసిల్దార్ తెలిపారు. గ్రామాల్లో ఒక సమస్య కూడా లేకుండా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఒక మాసం ఒక గ్రామం కార్యక్రమంలో అధికారులు అందరూ పాల్గొని ఆ శాఖ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గ్రామస్తులు చెప్పిన పలు సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## చెత్తను అందించే సరుకులను తీసుకుని వెళ్లాలి



బాలాయపల్లి, మే 7 ప్రభాతవార్త: గ్రామాల్లో ఉన్న చెత్తను స్వచ్ఛ రథం వద్ద అందించి సరుకులను తీసుకుని వెళ్లాలని ఎంపీడీవో నారాయణ తెలిపారు. మండలంలోని పాక పూడి గ్రామంలో స్వచ్ఛ రథాన్ని ఎంపీడీవో నారాయణ ప్రారంభించారు. ఇళ్లలో వచ్చిన చెత్తను స్వచ్ఛత వద్ద ఇస్తే నిత్యావసర సరుకులను వారి స్తారని తెలిపారు. చెత్తాచెదారాన్ని వీధుల్లో వేయకుండా స్వచ్ఛ రథంతో వచ్చిన సిబ్బందికి అందజేయాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారు అని చెప్పారు. వీధిలో ఎవరు చెత్తాచెదారం వెయ్యరాదని సూచించారు.

## ఒక మాసం ఒక గ్రామం కార్యక్రమం



బాలాయపల్లి, మే 7 ప్రభాతవార్త: ఒక మాసం ఒక గ్రామం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తహసిల్దార్ విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని కయ్యూరు గ్రామంలో ఒక నెల ఒక గ్రామం కార్యక్రమం తహసిల్దార్ నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్ ఓ వినతిపత్రాలు పత్రాలు గ్రామస్తులు అందజేశారు. గ్రామస్తులు చెప్పిన సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా హేమ



వెంకటగిరి, మే 7 ప్రభాతవార్త: వెంకటగిరి మున్సిపల్ కౌన్సిల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సీనియర్ న్యాయవాది అద్దంకి హేమ గాంధీని నియమించింది. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సూచన మేరకు ఆయనను నియమించినట్లు తెలిసింది. గతంలో స్యానింగ్ కౌన్సిల్‌గా జయప్రకాష్ జెట్టి వ్యవహరించారు. హేమ గాంధీ నియామకం న్యాయవాదులు వర్షం వ్యక్తం చేశారు.

## కామిరెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



నాయుడుపేట, మే 7 ప్రభాతవార్త: పట్టణంలోని తుమ్మూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి మోహన్‌రెడ్డి తండ్రి కామిరెడ్డి రామకృష్ణారెడ్డికి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఘన నివాళులర్పించారు. గురువారం ఉదయం కామిరెడ్డి రామకృష్ణారెడ్డి కన్ను మూసిన సమాచారాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వారి నివాసానికి చేరుకుని రామకృష్ణారెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కామిరెడ్డి మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, సూళ్లూరుపేట ఎంపీపీ అనిల్‌రెడ్డి, మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ జెట్టు వేణుయాదవ్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు రామకృష్ణారెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# దశాబ్దాల భూసమస్యలకు పరిష్కారం

**-తిరుపతి శెట్టిపల్లి మోడల్ టౌన్‌షిప్**




తిరుపతి,మే 7ప్రభాతవార్త: 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఉత్తమ విధానాలు విభాగంలో నాల్గవ బెస్ట్ ఇనిషియేటివ్‌గా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ శెట్టిపల్లి మోడల్ టౌన్‌షిప్ ప్రాజెక్టుపై అద్భుతమైన ప్రెజెంటేషన్ ఇచ్చారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న అత్యంత క్లిష్టమైన భూ సమస్యలను ల్యాండ్ పూలింగ్ స్కీమ్ ద్వారా ఎలా పరిష్కరించాలో ఈ ప్రాజెక్టు ద్వారా ఆయన సవివరంగా అధికారులకు వివరించారు. తిరుపతికి కూతవేటు దూరంలో, విమానాశ్రయం మరియు రైల్వే స్టేషన్‌కు అతి దగ్గరగా అద్భుతమైన రవాణా సదుపాయాలున్న ప్రాంతం ఈ శెట్టిపల్లి గ్రామం. సుమారు 636.38 ఎకరాల విస్తీర్ణమున్న ఈ గ్రామాన్ని 1948 చట్టం కింద ఇనామ్ ఎస్టేట్‌గా ప్రకటించి, 1979లో ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కలెక్టర్ తెలిపారు. అయితే, సెటిల్‌మెంట్ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో అక్కడ ఉంటున్న వారికి ఎటువంటి చట్టపరమైన హక్కులు, పట్టాలు దక్కలేదని ఆయన సభ ముందు ఉంచారు. ఐదు దశాబ్దాల పాటు ఎటువంటి చట్టబద్ధత లేకుండానే ఆ భూముల్లో క్రయవిక్రయాలు జరిగాయని, ఆ తర్వాత 201516లో ఈ భూములను రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22A కింద చేర్చడంతో రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిచిపోయాయని ఆయన సమస్య తీవ్రతను విశ్లేషించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు జూలై 2024 నుంచి ప్రభుత్వం పలు దఫాలుగా చర్చలు జరిపి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని కలెక్టర్ వెంకటేశ్వర్ వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో భాగంగా మొత్తం భూమిలో సుమారు 223.63 ఎకరాలను లబ్ధిదారులకు కేటాయించి, 65 ఎకరాలను మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థకు అప్పగించామన్నారు. అలాగే పర్యాటక శాఖ కోసం 90 ఎకరాల భూమిని ప్రత్యేకంగా కేటాయించినట్లు తెలిపారు. అర్హులైన 823 మందికి కనీసం 2 సెంట్ల స్థలం వచ్చేలా మొత్తం 2,111 ప్లాట్లను లేఅవుట్‌లో రూపొందించామని ఆయన వివరించారు. ఎవరికీ ఎలాంటి అన్యాయం జరగకుండా, పూర్తి పారదర్శకతతో ప్లాట్లను కేటాయించడానికి ఈకాం, ఎంట్రో ల్యాబ్స్ సహకారంతో ఈడిప్ (ఎలక్ట్రానిక్ లాటరీ) విధానాన్ని తీసుకొచ్చామని కలెక్టర్ సభకు తెలిపారు. జనవరి 15, 2026న ముఖ్యమంత్రి స్వయంగా ఈ ఆన్‌లైన్ విధానాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. ఈ ప్లాట్లకు సంబంధించి లబ్ధిదారులు చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీని కూడా ప్రభుత్వమే పూర్తిగా మాఫీ చేసిందని పంచుకున్నారు. ఈ బృహత్తర ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు పడుతున్న శ్రమను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. తుడా ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తిరుపతి అర్బన్, రూరల్, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం 7:30 నుంచి 10:30 వరకు, తిరిగి సాయంత్రం 6:00 నుంచి 9:00 గంటల వరకు ప్రత్యేక వేళల్లో రిజిస్ట్రేషన్లు చేస్తున్నామన్నారు. రోజూ సగటున 200 ప్లాట్ల చొప్పున ఇప్పటికే 1,302 ప్లాట్ల రిజిస్ట్రేషన్లు విజయవంతంగా పూర్తయ్యాయని ఆయన సగర్వంగా చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి విషయానికొస్తే, తుడాకు ఇచ్చిన 65 ఎకరాల ద్వారా సమకూరే సుమారు 250 కోట్ల రూపాయల నిధులతో ఈ టౌన్‌షిప్‌లో అద్భుతమైన వసతులు కల్పిస్తున్నామన్నారు. విశాలమైన సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, మురుగునీటి శుద్ధి కేంద్రం (ఊగిశి), తాగునీటి సరఫరా, విద్యుత్ సబ్‌స్టేషన్, మరియు గోవింద ధామం లాంటి సదుపాయాలతో పాటు 100 అడుగుల రోడ్డు అనుసంధానం కల్పిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ శెట్టిపల్లి మోడల్ టౌన్‌షిప్ ద్వారా ప్రజల కల నెరవేరడమే కాకుండా, లబ్ధిదారులకు సుమారు 1100 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు సమకూరాయని కలెక్టర్ స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ ఫీజుల మాఫీ ద్వారా ప్రజలకు 16.25 కోట్ల రూపాయల మేర లబ్ధి చేకూరిందని, అలాగే పర్యాటక శాఖకు ఇచ్చిన 90 ఎకరాల వల్ల ప్రభుత్వానికి 400 కోట్ల రూపాయల విలువైన ఆస్తి దక్కిందని ఆయన గణాంకాలతో వివరించారు. దశాబ్దాలుగా ఉన్న సమస్యను పరిష్కరించడానికి రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే మరియు మున్సిపల్ శాఖలు ఒకే తాటిపైకి వచ్చి అద్భుతమైన సమన్వయంతో పనిచేశాయని ఆయన కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి వివాదాల్లో ఉన్న ఇతర భూసమస్యల పరిష్కారానికి ఈ శెట్టిపల్లి ప్రాజెక్టు ఒక అత్యుత్తమ ఆదర్శ నమూనాగా నిలుస్తుందని వివరిస్తూ డాక్టర్ వెంకటేశ్వర్ తన ప్రెజెంటేషన్ ముగించారు.

## తిరుపతిరూరల్‌లో కబడ్డీ సమ్మర్ క్యాంప్‌కు శ్రీకారం




**తిరుపతిరూరల్, మే 7 ప్రభాతవార్త:** తిరుపతిరూరల్ మండలం దుర్గసముద్రంలో కబడ్డీ సమ్మర్ కోచింగ్ క్యాంప్-2026ను ఘనంగా ప్రారంభించారు. క్రీడా భారతి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరం యువతలో క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సాగుతుందని క్రీడా భారతి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మిట్టపల్లి సురేంద్రరెడ్డి తెలిపారు. పిఎంఏవై లేఅవుట్ ఏర్పాటు చేసిన ఈ క్యాంప్‌ను గురువారం ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో బాలురు, బాలికలకు ప్రత్యేకంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6గంటల నుంచి 8గంటల వరకు, సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు ప్రాక్టీస్ సెషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ ఆటలో అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

**నమోదుకు క్యూఆర్ కోడ్ సౌకర్యం**

ఆసక్తి గల యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో నాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కమసాని నరసింహారెడ్డి తెలిపారు. యువత సమ్మర్ క్యాంప్‌ను వినియోగించుకోవాలన్నారు. 'ఫిట్ ఇండియా' లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలని, క్రీడాకారులు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆటగాళ్ల నమోదుకోసం ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇతర వివరాల కోసం 9059522299 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ కోచ్ జస్వంత్, జగదీశ్‌లు పాల్గొన్నారు.

## కాలువల్లోంచి తొలగించినా...రోడ్డు మీద నుంచి తీయరు



శ్రీకాళహస్తి, మే 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పారిశుద్ధ్య పరిస్థితి దయనీయంగా మారింది. వందల మంది కార్మికులున్నా, కొత్తగా నియమించుకుంటున్నా పారిశుద్ధ పరిస్థితి మాత్రం మెరుగుపడటం లేదు. కాలువలు ఎన్నిరోజుల కొక మారు తీస్తారో తెలియని స్థితి. అయితే తీసిన చెత్తలు కూడా తొలగించటానికి సమయం చాలటం లేదు శ్రీకాళహస్తి మున్సిపాలిటీకి. ఒక వైపు మున్సిపల్ అధికారులు మరో వైపు సచివాలయ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. ఇక మున్సిపాలిటిని డివిజన్లుగా విభజించి బాధ్యతలు అప్పగించారు. అయినా పారిశుద్ధ్యం పరిస్థితి అధ్వాన్నంగా ఉందనటానికి అందరూ సంచరించే జయరామారావువీధిలో కాలువలోని చెత్తలు తొలగించారు. కానీ ఈ వ్యర్థాన్ని తొలగించకపోవటంతో ఆ వీధిలో రాకపోకలకు అంతరాయంగా మారింది. అసలే ఇరుకు రోడ్లు, ఉన్న రోడ్లలో కూడా ఆక్రమణలు. ఉన్న కాలిబాట నుంచి వెళ్ళే వారు కాలువల్లోంచి తొలగించిన చెత్తలను తొక్కుకుంటూ వెళ్ళాలి. ఇలా అయితే రోగాలు సోకవా? అని చర్చించుకుంటున్నారు.' పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్నట్లు మారింది.

**కార్మికుల ఫుల్... పనులు నిల్:**

శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పారిశుద్ధ్య పనులకు నియమించిన ఉద్యోగులే కాకుండా దేవస్థానం కూడా స్వీపింగ్‌కు సిబ్బందిని నియమించింది. వారు నాలుగుమాడావీధుల్లో స్వీపింగ్ చేస్తుంటారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో 135 రెగ్యులర్ కార్మికులుండే వారు. రిటైర్ అవుతూ అవుతూ నేడు 21కి పరిమితమయ్యారు. వారు కూడా బదలి వర్కర్లును నియమించి పనులు చేస్తుంటారు.ఇక అబ్కాస్ నుంచి 120మంది కార్మికులను నియమించుకున్నారు. ఇక కొత్తగా ఓ సారి 30 మందిని ఇంకో సారి మరో 20 మందిని నియమించుకున్నారు. ఎంత మంది కార్మికులను నియమించుకుంటున్నా పారిశుద్ధ్య పరిస్తితి మెరుగు పడటం లేదు. నాలుగుమాడావీధులు మినహాయిసే ఏ వార్డులో చూసినా దుర్గంధం, దోమల బాధ. కారణం కాలువల నిర్మాణంలో పారదర్శకత లేకపోవటం.లెవెలెంగ్ లేదు. కాలువల నిర్మాణ సమయంలో అధికారుల పర్యవేక్షణ ఉండటం లేదు. ఇక కాలువలు వంకటింకరగా నిర్మిస్తున్నారు. దాంతో కాలువల్లో మురికి నీరు ముందుకు సాగటం లేదు.ఇక కొన్ని చోట్ల కొత్తగా నిర్మిస్తున్న కాలువల మధ్యలో విద్యుత్ స్థంబాలు రావటం గమనిస్తే లక్షలు వెచ్చిస్తున్న కాలువల నిర్మాణం లోపభూయిష్టంగా మారింది. పట్టణం సుమారు 30చదరపుకిలో మీటర్లుంది.కానీ అక్కడ కాలువలు శుభ్రం చేసే కార్మికులు కరువయ్యారు, దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

## గంగమ్మకు 2.56లక్షల బంగారుచైను అందజేత



కుప్పం, మే 7 ప్రభాతవార్త:కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మకు 2.56లక్షల విలువ చేసే బంగారుచైనును హుండీలో వేసి ఓ కుటుంబం మొక్కులు చెల్లించుకుంది. ఆలయ ఛైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు సమక్షంలో తమిళనాడులోని రాయకోటకు చెందిన త్యాగరాజన్ శెట్టియార్ కుటుంబీకులు అమ్మవారికి 16గ్రాముల బంగారుచైనును కానుకగా సమర్పించారు. అనంతరం వారికి ఆలయంలో దర్శన ఏర్పాట్లు కల్పించారు.

## గుడిమల్లం ఇఓగా మునిశేఖర్



ఏర్పేడు,మే 7 ప్రభాతవార్త: ఏర్పేడు మండలంలోని అనందవల్లి సమేత పరశురామేశ్వరాలయ ఇఓగా మునిశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ ఆలయ ఇఓగా రామచంద్రారెడ్డి సుమారు 6 సంవత్సరాల పాటు పని చేసారు.ఆయన గత నెల 30న ఉద్యోగ విరమణ చేసారు. ఆయన స్థానంలో హథీరాంజీ మఠానికి చెందిన ఉద్యోగి మునిశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఉదయం ఆలయంలోని స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయన తరువాత ఇఓగా బాధ్యతలు స్వీకరించారు.పురావస్తుశాఖ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఆలయం ప్రస్తుతం దశలవారిగా అభివృద్ధి చెందుతుంది. టూరిజం కారిడార్‌లో చేర్చటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.అంతేకాక ఇక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు.ఆయన బాధ్యత స్వీకరణ సందర్భంగా ఛైర్మెన్ బత్తల గిరినాయుడు, ఆలయ అర్చకులు వంశీ ఉన్నారు.వారు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డిని కలసి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ ఈ ఆలయానికి ప్రపంచఖ్యాతి గుర్తింపు తతీసుకురావటానికి ప్రయత్నిస్తున్నామని అందుకు తగ్గట్లు ప్రచారం జరగాలని సూచించారు.

## అనుమతులు లేని నిర్మాణాలు...ముందే నిలుపుదల చేయండి

**-ఇన్‌చార్జి కమిషనర్ శారదా దేవి**



తిరుపతి,మే 7ప్రభాతవార్త: తిరుపతి నగరంలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలను ముందే గుర్తించి నిలుపుదల చేయాలని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోని పోస్టల్ కాలనీ, నారాయణ పురం, డి. బి. ఆర్ రోడ్డు, చింతలచేను, కైకాల చెరువు తదితర ప్రాంతాల్లో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులతో పాటు, నిర్మాణాలను పరిశీలించారు. నగరంలోని ఫుట్ పాత్ ఆక్రమణలు, అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నట్లు పిర్యాదులు ఎక్కువ వస్తున్నాయని తెలిపారు. పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బంది నగరంలో పర్యటిస్తూ అనుమతులు లేని నిర్మాణాలు గుర్తించి ముందే అడ్డుకోవాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇంచార్జి కమిషనర్ వెంట ఏసీపీ పార్వతి ప్రియ, స్వర్ణ వార్డు కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

## నేడు ఎపి ఎడ్‌సెట్ -2026 ప్రవేశ పరీక్ష

**- కన్వీనర్ శ్రీనివాసకుమార్**

కుప్పం, మే 7 ప్రభాతవార్త: ఆంధ్ర ప్రదేశ్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఎపి ఎడ్‌సెట్ )2026ను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు పరీక్షల కన్వీనర్ ఆచార్య శ్రీనివాసకుమార్ తెలిపారు. ఈ పరీక్షకు మొత్తం 24628మంది దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు 22651మంది అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు. పరీక్షలను రెండు షిఫ్టులుగా నిర్వహిస్తామన్నారు. ఉదయం 9-11గంటలు ఒక షిఫ్ట్, మధ్యాహ్నం 12.30-2.30గంటల దాకా మరో షిఫ్ట్‌లో పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష ప్రారంభంకు రెండు గంటల ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలులోకి అనుమతించేది లేదన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాల్లో ప్రథమ చికిత్స, భ ద్రత, రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.

## ప్రజల కష్టాలను తీర్చటానికే ప్రజా వేదిక: ఎంఎల్ఏ



శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రజల కష్టాలను తీర్చటానికే కూటమి ప్రభుత్వం ఉందని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన ప్రజా వేదికను నిర్వహించారు. నియోజకవర్గం నలుమూల నుంచి ప్రజలు కదలి వచ్చారు.నేడు ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై స్పందించాలని ఆదేశించిందని ఈ మేరకు తాను ప్రతి వారం ప్రజా వేదికను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రజా వేదికలో వచ్చిన అర్జిలను పార్వర్డ్ చేయకుండా ఎంఎల్ఏ తాను స్వతహాగా సంబంధిత అధికారితో చరవాణిలో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు చేరువౌతున్నారు. అక్కడకు వెళితే ఎంఎల్ఏ వవెంటనే తమ మొర ఆలకిస్తారు.పరిష్కరిస్తారనే నమ్మకం కల్గుతుంది.ఈ నేపథ్యంలో మండలంలోని గ్రామాల నుంచి పలు సమస్యలు భూములకు సంబంధించినవి వచ్చాయి.ఇక మున్సిపాలిటిలో పలువురు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే కమిషనర్ భవాని ప్రసాద్‌తో చర్చించారు. నిరుపేదల జోలికి వెళ్ళవద్దని సూచించారు.

## శివయ్య సేవలో కేంద్ర మంత్రి



శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో కేంద్ర అర్బన్,డెవలప్‌మెంట్,హౌసింగ్ మరియు పార్లమెంటరీ అఫైర్స్‌శాఖ మంత్రి కైలాస్, విజయవర్గియ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ బికె వెంకటేశులు, ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఇఓ బికె వెంకటేశులు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను తీర్థ ప్రసాదాలను అందించారు.

## చిన్నారులతో క్రికెట్: బాల్యంను గుర్తు తెచ్చుకున్న ఎంఎల్‌ఏ

ఏర్పేడు,మే 7 ప్రభాతవార్త



ఏర్పేడు మండలంలో పర్యటనకు వెళ్ళిన శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి దారి మధ్యలో చిన్నారులు క్రికెట్ ఆడుతుండగా హఠాత్తుగా కారు ఆపి దిగి ఆ చిన్నారులతో కలసి ఆడారు.ఆయన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరుసుకుంటూ ఆహ్లాదంగా చిన్నారులతో కలసి క్రికెట్ ఆడారు. ఆ చిన్నారులను నేను ఎవరో తెలుసా? అంటూ కుశల ప్రశ్నలు వేసారు. ఏర్పేడు మండలం మర్రిమంద గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్ళి వస్తూన్న సమయంలో రోడ్డు పక్కన చిన్నారులు క్రికెట్ ఆడుతుండటం గమనించారు.ఒక్కసారిగా తనకు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొచ్చిందన్నారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ ఆ చిన్నారుల ఆటను చూసిన తనకు ఒక్కసారిగా నా చిన్ననాటి రోజులు గుర్తుకొచ్చాయన్నారు.అప్పటి ఆ అమాయకత్వం,ఆటల పట్ల ఉన్న మక్కువ అంతా నా కళ్ళముందు కదలాడాయన్నారు. ఆగలేక ఆ పిల్లలతో కలసి కాసేపు బ్యాట్ పట్టి సంతోషాన్ని పంచుకున్నానని వివరించారు. చిన్నారులతో కలసి ఆడటం ఎంతో సంతోషాన్ని కల్గించిందన్నారు. అంతేకాక మానసిక ప్రశాంత ఇచ్చిందన్నారు. మన మూలాలను మన బాల్యాన్ని గుర్తు చేసుకునే ఇలాంటి క్షణాలు ఎంతో అమూల్యమైనవి ఆ చిన్నారుల కళ్ళలో అనందం వారి నిష్కలషమైన ప్రేమ ఎప్పటికిమరువలేనిదన్నారు.ఈజ్ఞాపకాలనుతానుజీవితాంతం పదిల పరచుకుంటానని ఎంఎల్‌ఏ అన్నారు.

## ప్రతి గ్రామానికి రోడ్డు: ప్రగతికి పరుగులు

### పేట నుంచి మర్రిమందకు రూ.90లక్షల రోడ్డు

ఏర్పేడు,మే 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించటానికి ప్రణాళికలు రూపొందించినట్లు ప్రగతికి పరుగులు తీయిస్తామని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలో దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకొని పాపానాయుడుపేట–మర్రిమంద రోడ్డునిర్మాణానికి రూ.90లక్షలు మంజూరు కాగా ఈ పనులకు ఎంఎల్‌ఏ భూమి పూజ జరిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఆర్‌అండ్‌బి మంత్రిగా నియోజకవర్గంలోని పలు గ్రామాలను పంచాయతీరాజ్ నుంచి ఆర్ అండ్‌బిలోకి కలిపి 'రహదారులు మన నాగరికతకు' నిదర్శనం అని చాటి చెప్పారని అయితే ఆ రోడ్లకు సింగారాలతో మహర్దశ కల్పిస్తున్నట్లు వివరించారు.ప్రతి గ్రామానికి అంతర్గత రోడ్లకు పంచాయతీరాజ్ నిధులతో పాటు ప్రధాన రోడ్లకు ప్రత్యేక నిధుల సాధనకు కృషి చేస్తున్నానన్నారు.అంతేకాక జిల్లా కలెక్టర్ మనకు ఒక వరం అన్నారు.విమానాశ్రయం పరిసరాల్లో రోడ్లకు నిదులు కోరిన వెంటనే మంజూరు చేస్తూ అభివృద్ధిలో ఎనలేని సహకారం అందిస్తున్నారని ఎంఎల్‌ఏ వివరించారు. రాబోవు రోజుల్లో ఒక సారి వేసిన రోడ్లు కనీసం పాతికేళ్ళు ఉంటే నాణ్యతతో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో బ్రహ్మరథం పట్టారు. వారి అలోచనలు, మనోభావాలకు అనుగుణంగా తాము పని చేయాల్సి ఉందని వివరించారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా ఏ అధికారికి ఏ ఇబ్బంది వచ్చినా తమ పార్టీ వారు ఇబ్బంది పెడుతున్నా తన దృష్టికి తీసుకురావాలని ఎంఎల్‌ఏ సూచించారు. ఏర్పేడు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తూనే ఉంటామన్నారు.ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజునాయుడు, మాజీ జడ్‌పిటిసి పేరం ధనంజయులు నాయుడు,పూల హేమాక్షి మడిబాక కు చెందిన రాయపనేని రవి నాయుడు,మోహన్‌నాయుడు,మునెయ్య,సుబ్రమణ్యం,తహశీల్దార్ రాజశేఖర్ ఎంపిడిఓ సౌభాగ్యం, ఆర్‌అండ్‌బి ఎఇఇ మురగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరికి నివాళులు

ఏర్పేడు,మే 7 ప్రభాతవార్త



తెలుగుజాతి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన విప్లవ వీరుడు అల్లూరి సీతా రామ రాజు అని శాసన సభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మర్రిమంద వద్ద అల్లూరి సీతా రామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ బ్రిటిష్‌వారి గుండెల్లో ఫిరంగుల మోత మోగించి వారికి నిద్రలేకుండా చేసిన మన్యం వీరుడు అన్నారు.మన్యం గడ్డపై స్వేచ్ఛాగీతం ఆలపించిన అల్లూరి త్యాగాన్ని మరువలేమని ఆయన పోరాట పటిమ అంకిత భావం తర తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్‌పిటిసి పేరం ధనంజయులు నాయుడు, నాగరాజు నాయుడు, రవినాయుడు,మోహన్‌నాయుడు,రవి నాయుడు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తిలో కంచిపీఠం కళాశాల ప్రవేశాలకు శ్రీకారం

శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కంచి కామకోటి పీఠం యూనివర్శిటి లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించారు. ఎంతో కాలంగా యూనివర్శిటి నిర్వహిస్తున్నప్పటికి ఇతర ప్రాంతాలకు అవకాశం కల్పించలేదు. అయితే ఈ ఏడాది అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తూ గురువారం శ్రీకాళహస్తిలో సమావేశం ఏర్పాటు చేసారు. శ్రీచంద్రశేఖర సరస్వతి విశ్వ మహా విద్యాలయలో ప్రవేశాలకు అవకాశం కల్పించారు.బిఇ,బియస్‌సి, బిసిఏ వివిధ డిగ్రీలలో,లా, బిఏ,ఎం,ఎస్, ఎండి,ఎంయస్ (అయుర్వేద)లలో ప్రవేశాలకు దరఖాస్తులను కోరారు.

## విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

శ్రీకాళహస్తి, మే 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి ఆదేశాల మేరకు గురువారం జరిగిన వేసవి విజ్ఞాన శిబిరంలో విశ్వ కవి రవీంద్ర నాథ్ ఠాగూర్, అల్లూరి సీతారామరాజు వర్ధంతిని ఘనంగా నిర్వహించామని గ్రంథాలయ అధికారి ఏ.హరికృష్ణ అన్నారు. ఈ సందర్భమును పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వము చిత్రలేఖనము పోటీలు నిర్వహించి విజేతలకు ప్రథమ బహుమతిగా డిక్షనరీ ద్వితీయ బహుమతిగా మ్యాథ్స్ ఫార్ములాస్ తృతీయ బహుమతిగా ప్రముఖుల జీవిత చరిత్ర పుస్తకములను బహుకరించడం అయినదని హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బోధిస్తూ విరాళంగా ప్రోత్సాహక బహుమతులు కూడా అందించిన ఎస్ ఎస్ ఆర్ అకాడమీ మంజు నాథ్కు కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు. అదే విధంగా గ్రంథాలయమునుకు ప్రతిరోజు వచ్చే పాఠకులు శివకుమార్ విద్యార్థులకు అవసరమైన డ్రాయింగ్ సామాగ్రి విరాళముగా ఇచ్చినందుకు వారికి అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులు కూడా గ్రంథాలయములో జరుగు ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనే విధంగా పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధకులు మంజునాథ్,యుగంధర్, ముని సుబ్బారెడ్డి, రేవతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రేజలకు, రైతులకు అధిక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది జగనన్న

– నూకతోటి రాజేష్

కేవీబీ పురం, మే 7 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో మండల వైసీపీ అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో సత్యవేదు నియోజకవర్గం పరిశీలనగా వచ్చిన డబ్బుల శ్రీమంత్‌రెడ్డి నూతన పార్టీనాయకుల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ సత్యవేదు నియోజకవర్గ ఇన్‌చార్జి నూకతోటి రాజేష్, సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ డబ్బుల శ్రీమంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పార్టీ కార్యకర్తలపై అన్యాయంగా రెడ్‌బుక్ ఏర్పాటు చేసి పోలీసు కేసులను నమోదు చేయడం వారిని హింసించడం సరికాదని అధికారం అనేది శాశ్వతం కాదని అది ఎప్పుడూ ఎలా మారుతుందో ప్రజల చేతుల్లో ఉంటుందని తెలిపారు. ప్రస్తుత తెలుగుదేశం పార్టీని దయపట్టారు కాబట్టి వైసీపీ పార్టీ కార్యకర్తలకు తామెప్పుడు అండగా నిలుస్తామని చెప్పడం జరిగిందన్నారు.అధికారం రాముందు రాజకీయం సహజమని అధికారం వచ్చిన తరువాత ప్రతి ఒక్కరిని సమన్యాయంగా చూడాలని రాజకీయం చేయకూడదని వెల్లడించారు. 2029లో రాబోయేది ఏది వైసీపీ పార్టీ అని జగన్ ముఖ్యమంత్రి అవుతాడని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన డబ్బుల శ్రీమంత్‌రెడ్డిని మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య, నూకతోటి రాజేష్ శాలువలతో గజమాలలతో ఘనంగా సన్మానించారు. చిన్న చిన్న సమస్యలు పొరపాట్లు ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకురావాలని, మండలంలో వైసీపీ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వైసీపీ మండల అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఎలాంటి ప్రభావితానికి లొంగకుండా ఓర్పుతో ఐక్యత భావంతో ఉంటూ పార్టీని ప్రతి ఒక్కరు ముందుకు నడపాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రాయదుర్గం మునిలక్ష్మి నందకుమార్, పాడి లాలి బాబుయాదవ్, ఇంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గౌనిపరం రామవర్మ, ఎంపీటీసీ అయ్యప్ప, మాజీ సర్పంచ్ కరపారెడ్డి గిరిరెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు సంఘం కార్యదర్శి జాకీర్ హుస్సేన్, అమరంబేడు మనీ, పూడి ముని, పర్వతాల బాల సుబ్రహ్మణ్యం, రామారావు, చిరంజీవి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కి ఆత్మీయ స్వాగతం పలికిన ప్రణీత్‌రెడ్డి

నాగలాపురం, మే 7 ప్రభాతవార్త:



సత్యవేదు నియోజకవర్గంలోని సత్య వేదు మండలం ఆరూరు పంచాయతీలో నూతన క్యారియర్ ఏసీ పరిశ్రమ భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్‌ని నాగలాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ప్రణీత్‌రెడ్డి శ్రీసిటీ హెలిప్యాడ్ సమీపంలో ఆత్మీయంగా స్వాగతం పలికారు. ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ సత్యవేదు నియోజకవర్గ గ్రూపు రాజకీయాలను దృష్టిలో ఉంచుకుని సరిదిద్ది నాగలాపురం మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

వడమాలపేట, మే 7 ప్రభాతవార్త:



గ్రామస్థాయిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికే సందర్శన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తెలిపారు. గురువారం ఒక గ్రామం ఒక నెల, నాలుగు సందర్శన గ్రామసభలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సమస్యలను ఎక్కడికక్కడే పూర్తి స్థాయిలో తీర్చేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సమస్యలు లేని గ్రామాలుగా చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. మండల పరిధిలో ఒక పంచాయతీలో ఒక వారం అర్జీలు స్వీకరించడం, రెండో గురువారం సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం, మూడో గురువారం సమస్య ఏర్పడితే ఇరువర్గాలతో సామరస్యంగా మాట్లాడి చివరి వారం పూర్తిగా రెవెన్యూ, ఇతరత్రా సమస్యలు లేని గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యంగావినూత్న కార్యక్రమాన్ని ప్రజల ముంగిటకు తీసుకువచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జరీనా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానీబాషా, జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు ధనంజయలునాయుడు, లక్ష్మీప్రసన్న, ఉమాపతిరావు, తులసిరామిరెడ్డి, వెంకటరమణ, ఉదయయాదవ్, శివరాయల్,హేమావతి, దేవ, వీఆర్‌వోలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ యూనియన్ డిపోకమిటి ఎన్నిక!

శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి ఎపియస్ ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్యసమావేశం గురువారం జరిగి డిపో నూతన కమిటిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు.సమావేశానికి డిపో అధ్యక్షులు జిపిఎస్ ఆచారి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా రాష్ట్ర డెప్యూటి జనరల్ కార్యదర్శి ఆవుల ప్రభాకర్,విశిష్ట అతిదిగా యూనియన్ గౌరవాధ్యక్షులుగా అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్‌టిసిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు.నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా డిపోమాజీ కార్యదర్శి పిఎస్‌కుమార్‌ని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సమావేశంలో ఎన్నుకున్నారు. డిపో కార్యవర్గంలో అధ్యక్షులుగా జిపిఎస్ ఆచారి కార్యదర్శిగా టి.లింగమూర్తి వర్కింగ్ అధ్యక్షుడుగా పిఆర్‌బాబు సహాయ కార్యదర్శిగా పి.పట్టాభి లను ఎన్నుకున్నారు. కాగా రాష్ట్ర, జోనల్,జిల్లా డిపో కమిటి నాయకులు హాజరయ్యారు.ఈ సమావేశంలో జోనల్ వర్కింగ్ అధ్యక్షుడు సి.మధు,జిఆర్ చంద్ర, మస్తాన్,మురుగమ్మ, సుజాత, మనోహర్, కె.సి రెడ్డి, నరసింహులు, కుప్పయ్య, సుధాకర్, గురవమ్మ, విఆర్‌జే లక్ష్మీ,సుధీర్,సిసిఎస్ మాధవాచారి సివి బాబు, పిఎస్ ప్రసాద్,రోశయ్య, మురళి, జివి సుబ్బయ్య, ఏజె గోపాల్,రామకృష్ణ, శరవణ,ఈశ్వరయ్య,రామకృష్ణలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తెలుగుయువత నాయకుడు మృతి

తొట్టంబేడు,మే 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం బోనుపల్లి గ్రామానికి చెందిన తెలుగుయువత నాయకుడు రాకేష్ యాదవ్ తన ద్వి చక్రవాహనంపై పయనిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు సమాచారం అందుకున్న శాసనసభ్యుడు బబొజ్జల వెంటకసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి గ్రామానికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించారు. రాకేష్ భౌతికాయానికి నివాళులర్పించారు.వారి కుటుంబసభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా పార్టీకి జవాబుదారి తనంతో పాటు పడిన రాకేష్ కుటుంబాన్ని ఆదుకొనుటకు పార్టీ ఉందని సముదాయించారు.

# తిరుపతి డివిజన్

## అభయక్షేత్రంలో సుభద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



తిరుపతి విద్య, మే 7 ప్రభాతవార్త

స్థానిక అభయక్షేత్రంలో సుభద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తి, సేవా భావాల మధ్య ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సుమారు 200 మందికి భోజన వసతి కల్పించి అవసరమైన వారికి ఆత్మీయంగా అన్నప్రసాదం అందించారు.కార్యక్రమంలో ఖ్యూ ఎక్స్ ఇంపాక్ట్ సీఈఓ గోవింద రెడ్డి బాలు,సంస్థ ఉద్యోగులు పాల్గొని స్వయంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోవింద రెడ్డి బాలు మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం కన్నా గొప్ప సేవ లేదని, భవిష్యత్తులో కూడా సుభద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.సంస్థ ఉద్యోగులు కూడా సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.అభయక్షేత్రం తరఫున తష్లీమ్ సుల్తానా మాట్లాడుతూ సేవా కార్యక్రమానికి ముందుకొచ్చిన సుభద్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోవింద రెడ్డి బాలు, ఖ్యూ ఎక్స్ ఇంపాక్ట్ ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సమాజంలో సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమం సేవా స్ఫూర్తితో, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.

## స్మార్ట్ అగ్రీ ప్రాజెక్టుకు ద్వితీయ బహుమతి

తిరుపతి విద్య మే 7 ప్రభాత వార్త



ఏర్పేడు ఐజర్ విద్యాసంస్థలో ఇటీవల నిర్వహించిన ఏఐ ఫర్ లైఫ్ హాకథాన్ లో ఎస్వీయూకు చెందిన ఎంసీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులు రూపొందించిన స్మార్ట్ అగ్రీ ఏఐ ప్రాజెక్టు ద్వితీయ స్థానం సాధించింది. విజేతలకు నిర్వాహకులు రూ.5 వేల నగదు బహుమతిని అందజేశారు.ప్రొఫెసర్ కే. విజయలక్ష్మీ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ ఆధునిక ఏఐ ఆధారిత వ్యవసాయ ప్రాజెక్టును విద్యార్థులు ఎస్. వంశీ, కే. శ్రీనివాసులు అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎస్వీయూ వీసీ టాటా నర్సింగరావు, రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు అభినందించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జి. అంజన్ బాబు, ప్రొఫెసర్ శ్రీదేవి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## టీటీడీ ఉద్యోగుల సంక్షేమానికి పాలకమండలి కీలక నిర్ణయాలు

తిరుపతి విద్య, మే 7 ప్రభాతవార్త



టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకోవడాన్ని ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు వంకీపురం పవన్ హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఇంటి స్థలాల అభివృద్ధి పనుల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి పనులను వేగవంతం చేయాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు.టీటీడీ ఎంప్లాయిస్ హెల్త్ ఫండ్‌లో పెండింగ్‌లో ఉన్న సుమారు 600 మెడికల్ బిల్లులకు ఆమోదం తెలపడంతో పాటు మెడికల్ రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడం ఉద్యోగులకు ఎంతో ఊరటనిచ్చే నిర్ణయమని పేర్కొన్నారు. అలాగే ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌కు ప్రతి సంవత్సరం రూ.25 కోట్లు కేటాయించడం కూడా స్వాగతించదగ్గ విషయమన్నారు.టీటీడీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, కార్పొరేషన్ ఉద్యోగులకు స్వామివారి దర్శనం, గుర్తింపు కార్డు, వైద్య సదుపాయం, లడ్డు కార్డు కల్పించాలని నిర్ణయించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకున్న ధర్మకర్తల మండలి అధ్యక్షుడు బి.ఆర్. నాయుడు, పాలకమండలి సభ్యులు, ఈఓ, అదనపు ఈఓలు, సంయుక్త ఈఓలు, ఉన్నతాధికారులకు వంకీపురం పవన్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఒక నెల... ఒక గ్రామం... 4 విడతల సదర్శనం కార్యక్రమంలో అర్జీల స్వీకరణ

వరదయ్యపాలెం, మే 7, ప్రభాతవార్త




ఒక నెల.. ఒక గ్రామం.. 4 విడతలు సదర్శనం కార్యక్రమం, కదూరు సచివాలయంలో జరిగింది. వరదయ్యపాలెం మండల తహసీల్దార్ సుధీర్, పాల్గొని గ్రామస్తుల నుంచి అర్జీలు స్వీకరించారు. స్మశాన వాటికకు దారి ఏర్పాటు, విద్యుత్ తీగల ఎత్తు పెంపు, ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం, భూ సమస్యలు, పొజిషన్ పట్టాలు, జీరో ఖాతాలు, కదూరు సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ ఖాళీ భర్తీ చేసి విద్యార్థులకు సర్టిఫికెట్‌లలో ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తులు చేసినట్లు తెలిపారు.

## కాలు జారి పడి గాయాలపాలైన మహిళ

కేవీబీ పురం, మే 7 ప్రభాతవార్త:



కేవీబీ పురం మండలం తిమ్మ సముద్రం గ్రామ నివాసి పి.చంద్రయ్య భార్య పి.గోవిం దమ్మ(55) శ్రీకాళహస్తి పట్టణంలో ఓ దుకాణంలో పని చేస్తుంది. ఈ తరుణంలో ఉదయం వెళ్లి సాయంత్రం వచేస్తుంది. గురువారం ఉదయం 7.30 గంటల ప్రాంతంలో శ్రీకాళహస్తికి వెళ్లేందుకు తిమ్మ సముద్రం గ్రామం వద్ద శ్రీకాళహస్తి పల్లె వెలుగు హెయిర్ ఆర్టీసీ బస్సు రాగానే ఆమె బస్సు ఎక్కేటప్పుడు బస్సు కదలడంతో కాలు జారి కింద పడింది. దీంతో ఆర్టీసీ బస్సు వెనుక చక్రాలు కాలు మీదకి ఎక్కడంతో ఎడమ కాలు బాగా గాయాలు కావడంతో వెంటనే గోవిందమ్మను బంధువులు శ్రీకాళహస్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆమెను శ్రీకాళహస్తి నుంచి మెరుగైన వైద్యం కొరకు తిరుపతికి తరలించారు. గోవిందమ్మ మనుమడు అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఓబయ్య తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ - ఎమ్మెల్యే



కేవీబీ పురం, మే 7 ప్రభాతవార్త:

కేవీబీ పురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కరపారెడ్డి వెంకటేశ్వరులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.54132లు చెక్కును సత్యవేదు ఎమ్మెల్యే ఆదిమూలం అందజేశారు. ఆయనతో పాటు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ఒక నెల ఒక గ్రామం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి




**ముక్కా రూపనంద రెడ్డి**

రైల్వేకోడూరు రూరల్, మే 7 ప్రభాతవార్త: రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతీలో గురువారం సాయంత్రం టిడిపి ఇన్చార్జ్ ముక్క రూపనంద రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక నెలఒక గ్రామము అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ అమర్నాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలో ఉన్న ప్రజా సమస్యల మీద పలు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా రూపనంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా చెప్పవచ్చని రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ఆర్ ఐ లక్ష్మీదేవి, సృజిని, వెంకటసుబ్బయ్య, బండారు మల్లి, సర్వేర్ బాలసుబ్రమణ్యం గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు మైక్ సెట్ బహుకరణ



రైల్వేకోడూరు రూరల్, మే 7 ప్రభాతవార్త: విక్టరీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రైల్వేకోడూరు పోలీస్ స్టేషన్‌కు విక్టరీ నరసింహారెడ్డి మైక్ సెట్ వితరణగా పట్టణ సీఐ చంద్రశేఖర్,ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది ప్రతి రోజు వివిధ గ్రామాలలో ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నందుకు ప్రజలందరికీ స్పష్టంగా తెలియజేసేందుకు మైక్ సెట్ ఎంతో అవసరం అనే ఉద్దేశంతో మైకు సెట్ విరాళంగా అందజేశాం అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి డిగ్రీ కళాశాల ముత్యాల ప్రిన్సిపల్ పెంచలయ్య పాల్గొన్నారు.

## ఏపీఎండీసీ సంస్థ పరిరక్షణ కోసం

**మే18న చలో ఏపీఎండీసీ కార్యక్రమం!- నేటి నుండే సంతకాల సేకరణ!**



రైల్వేకోడూరు రూరల్, మే 7 ప్రభాతవార్త: ఏపిఎండిసి,సంస్థ పరిరక్షణ పోరాట కమిటీ సమావేశాన్ని కోడూరులో గురువారం సిహెచ్.చంద్రశేఖర్ అధ్యక్షతన, ఏపీఎండీసీ పరిరక్షణ పోరాట కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఏపీఎండీసీ పోరాట కమిటీ కన్వీనర్ కందారపు మురళి మాట్లాడుతూ సంస్థను కాపాడుకునే బాధ్యత కార్మికులు, మిల్లు ఓనర్లు వీటి పైన ఆధారపడిన ఈ ప్రాంత ప్రజలు ఐక్యమై పోరాడి సంస్థను పది కాలాలపాటు మనుగడ సాధించే విధంగా నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ప్రత్యక్ష పరోక్షంగా దాదాపు 30 వేల మంది పైగా దీనిపైన ఆధారపడి జీవిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలు, అధికారులు, పెద్ద కాంట్రాక్టర్తో కుమ్మక్కై, 60 లక్షలు బల్క్ టెండరు కట్టబెట్టడం వల్ల సంస్థ మనుగడ ప్రశ్నార్థకమైందన్నారు. సంస్థ అభివృద్ధికి, ఇల్లు భూములు ఇచ్చిన ప్రజలకు, కార్మికుల కు ఉద్యోగ భద్రత, స్థానిక మిల్లులకు, బెరైటీస్, ఇవ్వాలని, బెరైటీస్ రాయిని ఎక్స్పోర్ట్ చెయ్యకుండా, పౌడర్ ను మాత్రమే ఎక్స్పోర్ట్ చేసి ఈ ప్రాంత మిల్లులకు అందులో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలన్నారు , అంతర్జాతీయ మార్కెట్ ఒకే సంస్థ, ఒకే ధర, ఉండాలని డిమాండ్ చేశారు. ఈనెల 18న చలో ఏపీఎండీసీ,కార్యక్రమంలో రాజకీయాలకతీతంగా, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నేటి నుండే, సంతకాల సేకరణ, సంస్థ పరిరక్షనే నినాదంగా, ముఖ్యమంత్రి గారికి సంతకాలు సేకరించి ప్రజా ఉద్యమంనడపాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో,సీఐటీయూ తిరుపతి జిల్లా అధ్యక్షులు టి. సుబ్రహ్మణ్యం, ఏపీఎండీసీ బెరైటీస్, మిల్ అసోసియేషన్, అధ్యక్షులు, మాచినేని, విశ్వేశ్వర నాయుడు, పారిశ్రామిక వేత్త గుత్తి రెడ్డి హరినాథ్ రెడ్డి, పారిశ్రామిక వేత్త గునిపాటి, చెన్న రాయుడు, పారిశ్రామిక వేత్త పోతల లక్ష్మీనారాయణ, పారిశ్రామిక వేత్త కౌలూరి రమణారెడ్డి,పారిశ్రామిక వేత్త కస్తూరి రాజయ్య నాయుడు,పారిశ్రామిక వేత్త సరిత,పారిశ్రామిక వేత్త గజ్జల శ్రీనివాసులు గారు,మరియు ఏపీఎండీసీ కార్మిక సంఘ నాయకులు, ఆర్ వెంకటేష్, దేవకుమార్ రెడ్డి, ముత్యాల శ్రీనివాసులు, ఎం శ్రీనివాసులు, గుణపాటి వేణు, లావులూరి చరణ్, గంటా రాజా, చేను శివ, లావులూరి రాజేష్, జాన్ ప్రసాద్, లతీఫ్ , తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే

**వన్ మంత్ వన్ విలేజ్ విసిటింగ్ విజిట్స్: తహసిల్దార్**



ఓబులవారిపల్లి, మే 7 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ ప్రజా సమస్యల ప్రజా వేదికలు భాగంగా గురువారం ఓబులవారిపల్లి మండలం పెద్దవరం పాడు గ్రామపంచాయతీలో ప్రజలను ఉద్దేశించి తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని. రైతులకు సంబంధించిన భూ సమస్యలు అలాగే ప్రజలకు సంబంధించిన సమస్యలను వినతి పత్రాల ద్వారా అందిస్తే వాటిని వెంటనే పరిష్కారం మార్గాలు చూపి ఒక విలేజ్లో నాలుగు సార్లు విజిట్ చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ హాజరై శాఖపరమైన సమస్యలు పరిష్కారం చూపుతామన్నారు ఈ కార్యక్రమంలో పలు ప్రజా విన్నతులు వచ్చాయని వాటిని పరిశీలించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం వివిఎన్ రాజేంద్ర మరియు ఆర్ఐ మల్లికార్జున్రెడ్డి వీఆర్వోలు పంచాయతీ అధికారులు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## కల్లిపూడి గ్రామంలో విద్యుత్ కొరత

**తొట్టంబేడు మే 7 ప్రభాతవార్త**

తాటిపర్తి పంచాయతీ కలిపూడి గ్రామం తొట్టంబేడు మండలంలో బొజ్జల రిషితమ్మ దత్తత తీసుకున్న గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కరించకపోవడంతో ఇక్కట్లు పడుతున్నామని గ్రామానికి చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో విద్యుత్ సమస్య నిరంతరం వేధిస్తుందని దీనిని పట్టించుకునే నాధుడే లేడని గడిచిన రెండు రోజులుగా విద్యుత్ లేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు తమగోడులో వెల్లబోసుకున్నారు. వ్యవసాయానికి 7 గంటల ఉచిత విద్యుత్ అని చెప్పిన ప్రభుత్వం కనీసం గ్రామంలో ఉంటున్న ఇళ్లకు కూడా సరఫరా చేయలేని పరిస్థితి నెలకొని ఉందని,విద్యుత్ అధికారులకు సమస్యల విన్నవిస్తే అదిగో ఇదిగో అనే కాలయాపన చేస్తున్నారని కనీసం లైన్మెన్లను తనిఖీలు కూడా చేసిన పాపాన పోలేదన్నారు. పేరుకు మాత్రం దత్తత గ్రామం గా మిగిలింది తప్ప సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నారని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

## పేట బ్రదర్స్‌చే అన్నదాన కార్యక్రమం

**శ్రీకాళహస్తి, మే 7 ప్రభాతవార్త**




శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 80వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పేట చంద్రశేఖర్ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ 19వ శతాబ్దంలో ఉమ్మడి గోదావరి జిల్లా లంక గ్రామంలో నివసించిన మహా ఇల్లాలు అన్నం పెట్టే తల్లి ఆపదలో ఆదుకునే అన్నపూర్ణ అని పేరు ఉందని తన ఇంటి తలుపులు ఎప్పటికీ ఆకలితో వచ్చిన వారికి తెరిచే ఉంచేవారని అందుకే ఆమె పేరు మీద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా అన్నదాన కార్యక్రమాలు తమ వంతు సహాయంగా అందజేస్తున్నామన్నారు. గతంలో అన్నా క్యాంటీన్ పేరుతో ఉన్న పథకాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం గా మార్చే యోచనలో ఉందని ఆయన అన్నారు. శ్రీకాళహస్తిలోనే కాకుండా అన్నవరం, సింహాచలం, తిరుమల, విజయవాడ లాంటి దేవాలయాల్లో డొక్కా సీతమ్మ అన్నప్రసాదం పేరుతో నిత్యాన్నదానం జరుగుతుందని అక్కడ కూడా భక్తులకు ఉచితంగా భోజనం పెడుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీను,మనీ, డాక్టర్ నక్కా ప్రసాద్,నవీన్, ముని చంద్ర,రాజా, చందు,సాయివీర మహిళలు పేట శారద, నారాయణ, గాయత్రి, బత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోటికి పైగా నిధులు జమ - ప్రగతి సున్నా

**చెరివి ప్రాపర్టీ టాక్స్‌పై గుసగుసలు!**



సత్యవేడు, మే 7 ప్రభాతవార్త: పరిశ్రమలు రావడం...అదే వేగంతో ఆస్తి పన్ను కింద పంచాయతీలకు భారీగా నిధులు జమ చేసింది ఇంకేముంది ఆ పంచాయతీలో హైటెక్ వసతులు సమకూరిందని అనుకుంటే...మీరు తప్పులో కాలేసినట్టే...! ఇలా నిధులు జమయ్యాయి...కర్పూరంలా కనిపించకుండా పోయింది. వచ్చిన నిధులతో ఏం పనులు చేశారో అర్థం కాక తలలు పట్టుకుంటోంది సత్యవేడు మండలం చెరివి పంచాయతీ. ఈ పంచాయతీ పరిధిలో నిధుల వ్యయంపై పలు అనుమానాలు ఉన్నాయని అక్కడివాసులు ఆరోపిస్తున్నారు. ఆడిట్ పేరుతో అంతా కాకి లెక్కలు, నిధుల వ్యయం కు సంబంధించి సరైన రికార్డులు కూడా లేవని పలువురు అంటున్నారు. ఈ పంచాయతీ పరిధిలో చెరివి, మాధనపాళెం, చిగురుపాళెం గ్రామాలు ఉన్నాయి. భారీగా నిధులు వచ్చినప్పటికీ. పై గ్రామాల్లో కనీస వసతులు మెరుగు పడకపోగా, పంచాయతీ భవనం కూడా లేకపోగా ప్రతిసారి జరిగే పంచాయతీ సర్వసభ్య సమావేశం, గ్రామసభలు విధిలేక పాఠశాల ఆవరణలో నిర్వహించుకోవాల్సిన దుస్థితి నేటికీ ఇక్కడ నెలకొని ఉంది. అద్దె భవనంలోనే సచివాలయం ఇరుకు గదుల్లో, కనీసం సిబ్బంది రికార్డులను భద్రపరుచుకోవడానికి కూడా వీలు లేక అవస్థలు పడుతున్నట్లు చెరివి పంచాయతీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**దశలవారిగా జమ పనులు ఎక్కడ మా...**

ఈ పంచాయతీ చుట్టు పక్కల హీరో మోటార్స్, మెర్క్యూరీ, జిందో విండో ఎక్స్, ఐఈ తదితర పరిశ్రమలు నెలకొల్పారు. వీటి ద్వారా ప్రభుత్వం పంచాయతీ అభివృద్ధిని, మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ప్రాపర్టీ టాక్స్(ఆస్తు పన్ను) వసూలు చేసి చెరివి పంచాయతీ ఖాతాలోకి జమ చేశారు. (చెక్కుల రూపంలో) 2022 ఏప్రిల్ మాసం నుంచి 2026 వరకు సుమారు రూ.కోటి 19 లక్షలు ఈ పంచాయతీకి ప్రాపర్టీ టాక్స్ కింద ఏపీఐఐసీ వారు చెల్లించడం జరిగిందని విశ్వసనీయ వర్గాల సమాచారం. దశలవారిగా వచ్చిన నిధులు ఇలా ఉంది. 2022 ఏప్రిల్‌లో 55 లక్షల 60 వేలు, తదుపరి 2022 అక్టోబరు నెలలో మరో 20 లక్షల 67 వేలు, తరువాత 20 లక్షల 96 వేలు చొప్పున జమ కాగా 2024 నవంబరు మాసంలో 21 లక్షల 90 వేలు ఏపీఐఐసీ వారు పంచాయతీకి ఇచ్చారు. 2025 మే నెలలో 62 లక్షలు పంచాయతీకి ప్రాపర్టీ టాక్స్ కింద నిధులు విడుదల చేశారు. చెరివి పంచాయతీకి సమీపంలోని ఓ బ్యాంకులో ఉన్న ఖాతాలో చెక్కులు వేసుకుని ఇందులో నిధులు డ్రా చేసుకుని ఖాతాలో సున్నా బ్యాలెన్స్ పెట్టడం చర్చనీయాంశమైన విషయం. ఈ కోటి 19 లక్షల మొత్తంగా వచ్చిన నిధులు అప్పుడే కర్పూరంలా కరిగిపోయిందని పంచాయతీ వాసులు లబోదిబోమంటున్నారు.

**5 ఏళ్ళలో 8 మంది బదిలీ:**

ఏ పంచాయతీలో జరగని విధంగా చెరివిలో ఐదేళ్ళలో 8 మంది కార్యదర్శులు బదిలీ అయ్యారు. ఇలా రావడం...చెక్కులు రాసుకోవడం, నగదు డ్రా చేసుకోవడం అమ్మో ఇప్పుడు వద్దు ఇక్కడ అంటూ వెళ్లిపోవడం కార్యదర్శుల వంతుగా మారింది.

**వినతులు దండి - విచారణ మొండి:**

దాదాపు కోటి 19 లక్షలు వచ్చిన ఈ పంచాయతీలో చెప్పుకోదగ్గ ఒక్క అభివృద్ధి పని జరగలేదని అక్కడి వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడే ఉన్న స్థానికులు కొందరు నిధులు మింగేశారు స్వామి చర్యలు తీసుకోవాలని, విచారణ చేపట్టాలని నెత్తి నోరు మొత్తుకున్నారు. వినతుల సమర్పించారు. అధికారులు రావడం...ఆ రికార్డు లేవు....ఈ రికార్డులు లేవు....అప్పటి పంచాయతీ కార్యదర్శులు విచారణకు రాలేదంటూ చేతులెత్తేశారు. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో పరిశ్రమల నుంచి ప్రాపర్టీ టాక్స్ పంచాయతీకి జమ చేస్తున్నప్పటికీ ఆ నిధులను ఎలా మింగేశారంటూ పంచాయతీ వాసులు తలలు గోకుంటున్నారు. అక్రమాలకు పాల్పడ్డవారే...ఇప్పుడేమో చట్టం న్యాయం...నిధులు రావాలంటూ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారని మండలవాసులు మండి పడుతున్నారు.

**పరిశీలించాలి - ప్రత్యేకాధికారి త్రివిక్రమరావు:**

చెరివి పంచాయతీ పరిధిలో నిధుల అక్రమాలు జరిగాయని జిల్లా ఉన్నతాధికారులకు లిఖిత పూర్వక ఫిర్యాదులు అందాయి. వాస్తవాలు ఆరా తీసి అక్రమాలు జరిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం చెరివి ప్రత్యేకాధికారి త్రివిక్రమరావు తెలిపారు.

## బాలాజీ రైల్వే డివిజన్‌ను వేగవంతం చేయాలి

**- బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్**




తిరుపతి హెల్త్, మే 7 ప్రభాతవార్త: బాలాజీ రైల్వే డివిజన్‌ను వేగవంతం చేయాలని బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ పేర్కొన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం విశాఖపట్నంను ఇటీవల రైల్వే జోన్‌గా ప్రకటించబడిన విషయం హర్షణీయమైనదే అయిన ప్పటికీ, పరిపాలనా సమర్థత, వేగవంతమైన అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల విస్తరణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుంటే రైల్వే డివిజన్ ఏర్పాటు అత్యవసరం అనే భావన బలంగా వ్యక్తమవుతోందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గుంటూరు, విజయవాడ వంటి ప్రాంతాల్లో డివిజన్లు సమర్థవంతంగా పనిచేస్తుండగా, విశాఖపట్నం ప్రాంతం కూడా రైల్వే జోన్ మరియు డివిజన్ పరిపాలనా కేంద్రంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కానీ రాయలసీమ ప్రాంతం, ముఖ్యంగా తిరుపతి కేంద్రంగా ఉన్న ప్రాంతం మాత్రం ఈ పరిపాలనా సౌలభ్యం విషయంలో వెనులబాటుకు గురవుతోందన్నది ప్రజల భావన. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం రాష్ట్రానికి ప్రధాన ఆధ్యాత్మిక, పర్యాటక, ఆర్థిక కేంద్రంగా ఎదుగుతున్న తిరుపతి నగరం రోజురోజుకు విపరీతంగా అభివృద్ధి చెందుతోంది. దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో కూడా లక్షలాది మంది భక్తులు విచ్చేసే పవిత్ర క్షేత్రంగా తిరుపతి ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ నేపథ్యంలో రైల్వే పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడం అత్యవసరమని, ఈ పరిస్థితుల్లో, బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తూ తన డిమాండ్లను బలంగా ఉంచుతోంది: తిరుపతికి తక్షణమే కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలన్నారు. సాధ్యంకాకపోతే, సమీపంలో ఉన్న గుంటూరు రైల్వే డివిజన్‌ను తిరుపతికి తరలించి పరిపాలనా కేంద్రంన్ని బలోపేతం చేయాలన్నారు. రాయలసీమ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తిరుపతి వంటి ఆధ్యాత్మిక నగరానికి సరిపడే రైల్వే మౌలిక వసతులు, సిబ్బంది, సేవలను విస్తరించాల న్నారు. ముఖ్యంగా తిరుపతి జిల్లా 4 రైల్వే డివిజన్లతో అనుసంధానం కలిగివున్నది. గుంతకల్లు, గుంటూరు, బెజవాడ, చెన్నై డివిజన్లు దీని వల్ల పరిపాలనా పరమైన ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి ఇప్పటికే విస్తృత ప్రజా అవగాహన సదస్సులు, ర్యాలీలు, ప్రెస్మీట్లు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, కేంద్ర మంత్రులు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని, రైల్వే మంత్రిని ఢిల్లీలో కలిసి ఈ అంశంపై వినతి పత్రాలు సమర్పించామన్నారు. ఈ ఉద్యమం పూర్తిగా ప్రజల అభిప్రాయం ఆధారంగా కొనసాగుతోందన్నారు. తిరుపతికి రైల్వే డివిజన్ ఏర్పాటైతే కేవలం పరిపాలనా సౌకర్యమే కాకుండా, రాయలసీమ ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుంది. వ్యాపార సౌలభ్యం పెరుగుతుందన్నారు. ఉద్యోగావకాశాలు పెరుగుతాయి ప్రయాణికుల సేవలు మెరుగుపడతాయి. తిరుపతి అంతర్జాతీయ స్థాయి హబ్ మరింత బలపడుతుందన్నారు. ఈ విషయాలపై సాధన సమితి నమ్మకంగా తెలియజేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాభిప్రాయాన్ని గౌరవించి, తిరుపతి రైల్వే డివిజన్ ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి గట్టిగా కోరుతుందన్నారు.

## పూడిలో బిఆర్సి సెంటర్ ప్రారంభం

**తొట్టంబేడు, మే 7 ప్రభాతవార్త**




తొట్టంబేడు మండలం పూడి గ్రామంలో బిఆర్సి సెంటర్ ను ప్రారంభించినట్టు తొట్టంబేడు మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజనాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇచ్చే సహజ వ్యవసాయ పద్ధతుల్లో, ప్రభుత్వం రసాయన మందులకు బదులుగా ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇక్కడ ముఖ్య ఉద్దేశం కషాయాలు, (వేప,వావిలాకు కానుగ, సీతాఫలం) వీటి ద్వారా పురుగులు,గంగోలి పురుగులు నివారణ చేసుకో వచ్చునని, ద్రావణాలు (జీవామృతం, ఆవు పేడ మూత్రం బెల్లం శెనగపిండి పుట్ట మట్టి) అదేవిధంగా బీజామృతం ( విత్తన శుద్ధి) ఇది తయారీ విధానం, దీని ద్వారా భూసారం పెరుగుతుంది. మొక్క ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. పిఎండిఎస్ నవధాన్యాలు కల్లాపి చల్లుకొని 30 రోజులకు భూమిలో కలియ దుండడం దీని ద్వారా లాభమేంటంటే పచ్చి రొట్టెరువు భూమిలో చూసుకో జీవులు పెరుగుతాయి, అదేవిధంగా ఎల్లో ప్లేట్స్ దీని ద్వారా లాభం తెల్ల దోమ పెనుబంక పురుగులు వాటికి అంటుకొని చస్తాయన్నారు. ఇదే కాకుండా రైతులకు అనుకూలమైన ధరలు దీని ద్వారా రైతే తయారు చేసుకుంటాడు. పురుగు మందులు పట్టడానికి 2000 అయితే పది ఎకరాలకు సగబడే జీవామృతం దీని ద్వారా తయారు చేసుకోవచ్చు అన్నారు. దీంతో దిగుబడి తగ్గదు భూమి దెబ్బతిన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ నాయుడు, కొర్రపాటి వాసు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపద్దు : సీఐ

**తొట్టంబేడు, మే 7 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం శ్రీకాళహస్తి పిచాటూరు నడిమార్గ మధ్యం శివనాథపురం గ్రామం నందు తొట్టంబేడు మండలం సిఐ తిమ్మయ్యగా ద్విచక్ర వాహనదారులు, ట్రాక్టర్లు ఓనర్లను, డ్రైవర్లను గురువారం హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే ఆరు నెలల వరకు జైలు శిక్ష పదివేల రూపాయల జరిమానా రెండవసారి దొరికితే రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష 15000 వరకు జరిమానా అదేవిధంగా ప్రమాదం లో ఎవరైనా మరణిస్తే ఐపిసి 34 ప్రకారం 10 ఏళ్ల వరకు జైలు శిక్ష కేసును బట్టి లక్షల్లో పరిహారం చెల్లించవలసి ఉంటుందని ఆయన వారికి వివరించారు. మద్యం సేవించి గానే లైసెన్స్ లేకుండా గాని బండి పేపర్లు సరైనది లేకుండా గాని చలనాలు తప్పనిసరి అని హెచ్చరించారు. వీటిపై వారికి అవగాహన కల్పించారు. ఆయనతోపాటు ఎస్సై బి.బాలకృష్ణ ఉన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్

**- ఒక నెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు' కార్యక్రమం నిర్వాహణ**



తిరుపతిరూరల్, మే 7 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం మల్లంగుంట గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమం 'ఒక నెల–ఒక గ్రామం–నాలుగు సందర్శనలు' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. గ్రామస్థాయిలోనే భూ, రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్నిఅమలు చేస్తున్న విషయం తెల్సిందే. గురువారం మల్లంగుంటలో గ్రామ సచివాలయం వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ తహశీల్ధార్ జనార్ధన్‌రాజు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు స్థానికంగా పరిష్కరించటానికి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. గ్రామాలను రెవెన్యూ ఫిర్యాదుల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ వివాదాలు, హద్దు సమస్యలు, దారి వివాదాలు, మ్యూటేషన్ సవరణలు, జీరో నోషనల్ ఖాతాల మార్పులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, డాటెడ్ ల్యాండ్స్ వంటి సమస్యలను అధికారులు ప్రాథమికంగా పరిశీలించారు. 'ఒక నెల–ఒక గ్రామం–నాలుగు సందర్శనలు' కార్యక్రమానికి ఇళ్ల స్థలాలకు సంబంధించి సమస్యలు –4, పొజిషన్ సర్టిఫికేట్ కొరకు –1, ఆక్రమణలు సంబంధించి –2, సర్వీస్ ఇనాం మ్యూటేషన్ –1, సర్వే సంబంధిత సమస్య –1 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ హేమకుమార్, డిప్యూటీ ఎంపిడిఓ దయాసాగర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రఘువర్మ, విఆర్వో యోగానంద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం



శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి భక్తుల నుంచి విరాళాలు అందుతున్నాయి. గురువారం శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన కే.విశ్వనాధం రూ.50వేలు, కెవి రూన్సి రూ.10,116లు విరాళాన్ని అందించారు. ఈ మొత్తన్ని ఆలయ ఎఇఒ మోహన్ ద్వారా ఆర్థిక శాఖకు అందించారు. ఈ కార్యక్రమాల్లో ఎపిఆర్ఓ రవి పాల్గొన్నారు.

## చిట్వేల్ రోడ్‌లో ఉన్న కారు స్టాండ్‌ను మార్చండి

**నిత్యం మద్యం తాగడం ...ఘర్షణ పడటమే ఇక్కడ వెరైటీ!**



రైల్వేకోడూరు రూరల్, మే 7 ప్రభాతవార్త: రైల్వేకోడూరు పట్టణంలోని చిట్వేల్ రోడ్డు బ్రిడ్జి కింద ఉన్న కారు స్టాండ్ ను తక్షణమే మార్చాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రాంతము నందు నిత్యం పక్కనే ఉన్న బ్రాందీ షాపు వద్దకు వెళ్లడం త్రాగడం బాదుగల విషయంలో గొడవలు పడటం పరిపాటిగా మారిపోయిందని పక్కనే ఉన్న బ్రాందీ షాపు వద్దకు పరుగులు తీసుకొని వెళ్లడం తాగడం, ఘర్షణ పడటం ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని తక్షణమే కారు స్టాండ్ ను మార్చివేయాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉన్న కార్ స్టాండ్ నందు రెండు రోజుల క్రితం మద్యం మత్తులో యువకులు విచక్షణ రహితంగా కొట్టుకోవడం జరిగిందని కేవలం మద్యం తాగడం వల్లనే ఈ ఘర్షణ జరిగిందని వాహనదారులు ఇటువంటి ఘర్షణలు జరగకుండా కోడూరు పోలీసులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని కారు స్టాండ్ ను మార్చాలని లేనిపక్షంలో ఈ ప్రాంతమునందే ప్రజా సంఘాల చేత నిరసనలు తెలియజేస్తామని స్థానికులు తెలియజేశారు.

## ప్రభుత్వ విన్నూత్న ప్రణాళికలతో పారదర్శకత

**శ్రీకాళహస్తి రూరల్, మే 7 ప్రభాతవార్త**




కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అన్ని వర్గాలను సంతృప్తి పరచుటకు ప్రణాళికలు పథకాలు రూపొందించి అమలు చేస్తుందని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డిఅన్నారు. గురువారం శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యటనల్లో భాగంగా రెవెన్యూశాఖ సారథ్యంలో కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. తహశీల్దార్ టివి సుబ్రమణ్యం సారధ్యంలో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారులకు ప్రతి మండల స్థాయి అధికారులకు నెలకు ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని ఆ గ్రామాన్ని నెలలో నాలుగు సార్లు సందర్శించాలని ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. దీనినే గ్రామ సందర్శన ప్రజా సమస్యల పరిష్కారం అనే పేరుతో కూడా పిలుస్తారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఒకటవ వారంలో ఈ గ్రామ సభల నుంచి అర్జీలు సమస్యలు స్వీకరణ అదే విధంగా రోడ్లు, డ్రైనేజీ విద్యుత్, మంచినీరు వంటి సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రెండవ వారంలో ఇచ్చిన అర్జీలపై పురోగతి సచివాలయాలు, పాఠశాలలు, అంగన్వాడి హెల్త్ సెంటర్లు తదితర వాటిపై తనిఖీలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో మార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు,మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణాయాదవ్, తాటపర్తి రవీంద్రరెడ్డి,గ్రామానికి చెందిన నరసయ్య,నారాయణ, కృష్ణమ నాయుడు రంగయ్య,మురళీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.